RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

Classified Ads English / Telugu
• బహిరంగ ప్రకటనలు
• లీగల్ నోటీసులు
• ఉద్యోగ
• వ్యాపార
Change of Name | Lost of Documents | Legal Notices
Wanted Employees | Real Estate | Public Notices
సెల్: 9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :169 ‖ హైదరాబాద్ ‖ మంగళవారం, జూలై 29, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12




# సృష్టి కథ.. ఇంతింత కాదయా

## సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో బిగ్ ట్విస్ట్

- నగరంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను రాత్రికి రాత్రే ఎత్తేసినట్లు తెలుస్తోంది.
- సెంటర్‌కి ఉన్న బోర్డులను తొలగించడంతో పాటు సెల్లార్‌లో ఉన్న రెండు కార్లు మాయం
- విజయవాడ సెంటర్‌కు అనుమతులు లేవని, అక్రమంగా నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధికారులు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే
- ఈ తరుణంలో సోమవారం ఉదయం సెంటర్‌కు ఉన్న బోర్డులు మాయం కావడం గమనార్హం.
- సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో దర్యాప్తు లోతుల్లోకి వెళ్లే కొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

**విజయవాడ**

సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే డాక్టర్ అట్లూరి నమ్రతతో సహా 8 మందిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే కేసుల నేపథ్యంలో.. నగరంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను రాత్రికి రాత్రే ఎత్తేసినట్లు తెలుస్తోంది. సెంటర్‌కి ఉన్న బోర్డులను తొలగించడంతో పాటు సెల్లార్‌లో ఉన్న రెండు కార్లు మాయం అయ్యాయి. అదే సమయంలో.. విజయవాడ సెంటర్‌కు అనుమతులు లేవని, అక్రమంగా నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధికారులు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో సోమవారం ఉదయం సెంటర్‌కు ఉన్న - మిగతా3లో




## భూమ్మీద దేన్నైనా ఫోర్జరీ చేస్తారు కదా?

- ఈసీకి 'సుప్రీం' ప్రశ్న
- ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు ని చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ల కింద పరిగణించాల్సిందే
- బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌లో భాగంగా ఆధార్‌ను గుర్తింపుకార్డుగా ఈసీ పరిగణించడం లేదు

# బనకచర్ల ప్రాజక్ట్ పనులు ఇంకా చేపట్టలేదు

- బనకచర్లపై కేంద్రం కీలక ప్రకటన
- ఈ ప్రాజక్ట్ సాంకేతిక – ఆర్థిక అంచనాల కోసం కేంద్రం తగిన ప్రక్రియను అనుసరిస్తోంది
- ఈ ప్రాజెక్ట్‌పై సంబంధిత అధికారులు, పరీవాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నాం





## ఆ నిధులు పక్కదారి పట్టించారు

- కేసీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్
- గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది



## 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

- భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనం
- మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిది
- పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా హతం!

- పరేషన్ మహదేవ్ పేరుతో చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్
- ఆపరేషన్‌లో శ్రీనగర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం
- గత ఏడాది శ్రీనగర్-సోన్‌మార్గ్ హైవేలోని జడ్-మోర్హ్ టన్నెల్ నిర్మాణ పనుల్లో ఉన్న ఏడుగురిని హత్య చేసిన ఘటనలో కూడా సులేమాన్ ప్రమేయం



# సంపాదకీయం

## ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయడమే ఏకైక మార్గం!

గాజాలో ఇజ్రాయెల్ సామూహిక నరమేధానికి పాల్పడుతున్నది. ఒకజాతి మొత్తాన్ని సంహరించేలా చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా రోజుకు వందలాది మందిని హత్య చేస్తున్నది. మానవతా సహాయం, ఆహారం, వైద్య కోసం ఎదురుచూస్తున్న వారిపై సైతం బుల్లెట్లు, బాంబుల వర్షం కురిపిస్తున్నది. దీంతో 2023 అక్టోబర్ నుంచి సుమారు 60–80 వేల మంది వరకు మరణించారని గాజా ఆరోగ్యమంత్రిత్వ శాఖ, నేచర్ నివేదికల ద్వారా స్పష్టమవుతున్నది. ఇందులో సుమారు 18 వేల మంది చిన్నారులు ఉండగా, 15 వేల కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. రెండు వేల మంది వరకు వృద్ధులు ఉన్నట్టు అంచనా. గాజాలో మరణించిన వారిలో 59.1 శాతం మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఉన్నారని లాన్సెట్ ఒక నివేదికలో స్పష్టం చేసింది. ఇజ్రాయెల్ విధించిన దిగ్బంధం వల్ల ఆహారం, నీరు, ఇంధనం, వైద్య సామాగ్రి వంటి ప్రాథమిక అవసరాలు కూడా గాజాకు అందడం లేదు.దీనివల్ల ఆకలి చావులు, వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఇప్పటికే వందలాది మంది ఆకలితో మరణించినట్టు పలు రిపోర్టుల ద్వారా తెలుస్తున్నది. ఇందులోనూ 80 శాతం మంది చిన్నారులు ఉండడం మనసులను కలచివేస్తున్నది. గత కొన్ని రోజుల్లో ఆహార సహాయ కేంద్రాల వద్ద ఇజ్రాయెల్ సైనికులు జరిపిన కాల్పుల్లో 875 సాధారణ మంది పౌరులు మరణించారని ఐక్యరాజ్య సమితి (%ఖఅఠ్వస చీఛ్ఙశీఅం%) నివేదించింది. అంతేకాకుండా సుమారు 19 లక్షల మంది నిర్వాసితులుగా మారారు. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని వెంటనే ఆపాలని, మానవతా సహాయానికి అనుమతించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఇటీవల 28 దేశాలు నిర్ణయించాయి. ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి.ఇందులో ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఎస్టోనియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, ఐస్‌లాండ్, ఐర్లాండ్, ఇటలీ, జపాన్, లాట్వియా, లిథువేనియా, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, నార్వే, పోలాండ్, పోర్చుగల్, స్లోవేనియా, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, యునైటెడ్ కింగ్‌డమ్, గ్రీస్, మాల్టా, సైప్రస్ దేశాలు ఉన్నాయి.కాగా, వీరి డిమాండ్‌ను ఇజ్రాయెల్ తిరస్కరించింది. దీన్ని బట్టి చూస్తే ఈ 28 దేశాలు ప్రకటనలకే పరిమితమైతే ఎలాంటి లాభం ఉండదని స్పష్టమవుతున్నది. ఇజ్రాయెల్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశాన్ని ఒంటరిచేసేలా కఠిన ఆంక్షలు విధించాల్సిన అవసరమున్నది. గాజాలో యుద్ధ విరామం, మానవతా సహాయం అందేలా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెచ్చేలా ఇప్పటికే పలు దేశాలు చర్యలు మొదలుపెట్టాయి. ఇజ్రాయెల్ చర్యల కారణంగా వాణిజ్య ఒప్పందాన్ని సమీక్షించాల్సిన అవసరముందని ఇయు విదేశాంగ విధాన ప్రధాని కాజా కల్లాస్ ప్రకటించారు.యుకె ఇప్పటికే ఇజ్రాయెల్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. ఇజ్రాయెల్‌కు ఆయుధ బదిలీలు ఆపాలని యుఎన్ నిపుణులు సైతం హెచ్చరించారు. యుకె, మరికొన్ని దేశాలు ఆయుధ లైసెన్సులను కొంతవరకు నిలిపివేశాయి. బెలిజ్ ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలను నిలిపివేసింది. ఐర్లాండ్, నార్వే, స్లోవేనియా, స్పెయిన్ 2024లో పాలస్తీనాను దేశంగా గుర్తించాయి. యుఎన్ జనరల్ అసెంబ్లీలో పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రోన్ కూడా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గాజాలో యుద్ధాన్ని ఆపడానికి, మానవతా సంక్షోభాన్ని నివారించడానికి ఇది చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. అంటే ఫ్రాన్స్ జి7 దేశాల్లో పాలస్తీనాను దేశంగా గుర్తించే మొట్టమొదటి రాజ్యంగా నిలవనుంది. గాజాలో నరమేధాన్ని నిరోధించేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ ఇప్పటికే ఇజ్రాయెల్‌ను ఆదేశించింది.యుద్ధ నేరాలకుగాను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, మాజీ రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ పై ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. ఇజ్రాయెల్ పై కఠిన ఆంక్షలు విధించడం ద్వారానే ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావచ్చు. ముందుగా ఆయుధాల ఎగుమతులపై పూర్తి నిషేధం విధించాలి. పాలస్తీనాకు దేశ గుర్తింపును ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక మద్దతు అందించవచ్చు. ఐసిజె, ఐసిసి వంటి అంతర్జాతీయ న్యాయస్థానాల్లో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై మరిన్ని కేసులు వేసి చట్టపరమైన చర్యలకు డిమాండ్ చేయొచ్చు. గాజాలో 92% గృహాలు, 88% పాఠశాలలు ధ్వంసమయ్యాయని యుఎన్ నివేదికలు స్పష్టం చేశాయి. ప్రపంచ దేశాలు గాజా పునర్నిర్మాణానికి నిధులను కేటాయించడం ద్వారా దీర్ఘకాలిక సహాయాన్ని అందించవచ్చు.ఇది విద్య, ఆరోగ్యం, జీవనోపాధికి దోహదపడుతుంది.

మరోవైపు అన్ని దేశాల ప్రజలు సైతం ఇజ్రాయెల్ పై ఒత్తిడి పెంచే చర్యలకు సిద్ధం కావాల్సిన అవసరమున్నది. ఇప్పటికే అనేక దేశాల్లో పాలస్తీనాకు మద్దతుగా ప్రజలు ఉద్యమిస్తున్నారు. ఇది ఆయా దేశాలు తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేయగలవు. బాయ్ కాట్, డైవెస్ట్‌మెంట్, శాంక్షన్స్ (బిడిఎస్) ఉద్యమం ద్వారా ఇజ్రాయెల్‌తో వాణిజ్య ఒప్పందాలను సమీక్షించాలని యూరోపియన్ దేశాలను కోరుతున్నారు. రఫా క్రాసింగ్ ద్వారా ఆహారం, నీరు, వైద్య సామాగ్రిని గాజాకు చేరవేయడానికి ఈజిప్ట్‌తో సమన్వయం చేసుకోవాల్సిన అవసరముంది. 28 దేశాల సంయుక్త ప్రకటన గాజా సంక్షోభాన్ని ఖండించడంలో ఒక ముఖ్యమైన అడుగు. కానీ ఇది కేవలం మౌఖిక సందేశంగా మిగిలిపోకూడదు. గాజాలో నిరాయుధులు, చిన్నారులపై జరుగుతున్న దాడులు, ఆకలి చావులు, మానవతా సంక్షోభాన్ని నివారించడానికి ఈ దేశాలు ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించే ధైర్యం చేయాలి. అప్పుడే గాజా ప్రజలకు న్యాయం సాధ్యమవుతుంది.

# అణుశక్తితోనే మానవాళికి శ్రేయస్సు




రెండో ప్రపంచ మహా యుద్ధం మానవ చరిత్రలో అత్యంత ఘోరమైన పరిణామాలను మిగిల్చింది. 1945లో జపాన్ దేశంలోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికా సంయుక్త రాష్ట్రాలు వేసిన అణు బాంబుల ధ్వంసం లక్షలాది మంది అమాయక ప్రజల ప్రాణాలను హరించడమే కాదు, అక్కడి జీవ వ్యవస్థను శాశ్వతంగా ప్రభావితం చేసింది. ఈ ఘోర ఘట్టాల తరువాత అణుశక్తి అనే పదానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక భయానక భావం ఏర్పడింది. ఇదే సమయంలో అదే శక్తిని మానవాభివృద్ధికి శాంతియుతంగా వినియోగించ వచ్చని విశ్వాసంతో, 1953 డిసెంబరు 8న అమెరికా అధ్యక్షుడు డ్వైట్ డి ఐజెన్ హవర్ ఐక్యరాజ్య సమితి ప్రధాన సభలో “శాంతి కోసం అణుశక్తి” అనే ప్రసంగం ద్వారా ఒక అభూత పూర్వమైన ఆలోచనను ప్రపంచ దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రసంగం ప్రభావంతో అనేక దేశాలు అణుశక్తిని నియంత్రితంగా, శ్రేయస్సుకు అనుకూలంగా వినియోగించాలనే సంకల్పాన్ని పొందాయి. దీని ఫలితంగా 1956లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 82 దేశాల ప్రతినిధులు సమావేశమై అంతర్జాతీయ స్థాయిలో ఒక అణుశక్తి సంస్థను ఏర్పరచాల్సిన అవసరాన్ని గుర్తించి దాని కోసం చట్టబద్ధంగా ఏర్పాట్లు చేశారు. ఈ చట్టం ప్రకారం 1957 జూలై 29న అనేక దేశాలు అంగీకార పత్రాలపై సంతకాలు చేయగా, అదే తేదీని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఆవిర్భావ దినంగా గుర్తించారు. ఆగష్టు 1, 1957న ఈ సంస్థ కార్యనిర్వాహకంగా తన విధులను ప్రారంభించింది. ఆస్ట్రియా రాజధాని వియన్నాలో ప్రధాన కార్యాలయం ఉన్న ఈ సంస్థ ప్రస్తుతం 178 దేశాలను సభ్యులుగా కలిగి ఉంది. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే పరిమితం చేయాలనే సంకల్పంతో ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా అణుశక్తి వినియోగంపై పర్యవేక్షణ, నియంత్రణ, సహకారం వంటి కర్తవ్యాలను నిర్వర్తిస్తోంది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అణుశక్తిని నాశనానికి కాదు, మానవాళి శ్రేయస్సుకు ఉపయుక్తంగా మలచడం. విద్యుత్ ఉత్పత్తి, వ్యాధి నివారణ, వ్యవసాయ పరిశోధన, నీటి శుద్ధి వంటి అనేక రంగాలలో అణుశక్తిని వినియోగించేందుకు మార్గదర్శకత్వం కల్పించడం సంస్థ ధ్యేయంగా ఉంది. ఈ లక్ష్యాల సాధనకు ప్రపంచం లోని అణుశక్తి కేంద్రాలపై తనిఖీలు నిర్వహించడం, భద్రతా ప్రమాణాలను రూపొందించడం, సాంకేతిక సహకారాన్ని అందించడం, శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

అణు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, ఆయుధాల తయారీని నిరోధించేందుకు సంస్థ నిరంతరంగా చర్యలు తీసుకుంటోంది.ఈ సంస్థ అణుశక్తిని శాంతికోసం వినియోగించే దిశగా చేసిన విశేష కృషికి గుర్తింపుగా 2005లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఇది ఈ సంస్థతోపాటు అప్పటి ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఎల్ బరదైకి కూడా వరించింది. అణుశక్తి వ్యాప్తిని నిరోధించడంలో, శాంతియుత అవసరాలకు దాన్ని వినియోగించడంలో, ప్రపంచ దేశాల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంలో చేసిన కృషికి ఇది ప్రశంసాపాత్రమైన గుర్తింపు. భారత దేశం ఈ సంస్థలో 1957 నుంచే సభ్య దేశంగా కొనసాగుతోంది. భారత దేశానికి అణుశక్తి రంగంలో విశేష అనుభవం, స్వావలంబన ఉన్నప్పటికీ, అణుశక్తి వ్యాప్తిని నిరోధించే ఒప్పందంపై అభ్యంతరాలు ఉన్నందున దాని పక్కన నిలిచి, ఐఎఇఏతో సాంకేతిక, శాస్త్రీయ పరంగా సహకార బంధం కొనసాగిస్తూ ఉంది. 2008లో భారత దేశం అమెరికాతో శాంతియుత అణుశక్తి ఒప్పందం చేసుకున్న సందర్భంగా, ఐఎఇఏతో ప్రత్యేక పర్యవేక్షణ ఒప్పందానికి అంగీకరించింది. దీని ప్రకారం భారత దేశంలోని కొన్ని అణుశక్తి కేంద్రాలు ఈ సంస్థ పర్యవేక్షణకు లోబడి ఉన్నాయి.భారత దేశంలో ప్రస్తుతం 22 అణు విద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో కొన్ని కేంద్రాలు అంతర్జాతీయ పర్యవేక్షణలో ఉన్నాయి. భారత అణుశక్తి శాఖ, భాభా అణు పరిశోధన సంస్థ, అణు విద్యుత్ సంస్థ, అంతరిక్ష పరిశోధన సంస్థ తదితర శాస్త్రీయ సంస్థలు ఐఎఇఏ సహకారంతో అనేక అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్నాయి. వ్యవసాయ రంగంలో విత్తనాల అభివృద్ధి, కీటకనాశక పరిశోధనలు, నీటి పరిశుద్ధత విశ్లేషణ, వ్యాధి నిర్ధారణ పరికరాలు, క్యాన్సర్ చికిత్సల్లో న్యూక్లియర్ వైద్యం వంటివి ఈ సంస్థ సహకారంతో భారత దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలుగా నిలిచాయి. ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు పదిశాతం వరకు అణుశక్తిపై ఆధార పడుతున్నది. శుద్ధమైన, కాలుష్య రహిత శక్తి మూలంగా అణు శక్తికి ప్రాధాన్యం పెరుగుతున్నది. కానీ, అణు ప్రమాదాల భద్రతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో ఐఎఇఏ భద్రతా ప్రమాణాలను మరింత కఠినతరం చేసింది. ఉక్రెయిన్‌లోని జాపోరిజ్యా అణుశక్తి కేంద్రంపై యుద్ధ భయాలు నెలకొన్న సందర్భంలో ఐఎఇఏ నేరుగా తన పరిశీలకులను పంపించి భద్రతా నివేదికలు అందజేయడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నమ్మకాన్ని ఏర్పరిచింది. ఇరాన్ అణుశక్తి ఒప్పందం, ఉత్తర కొరియా అణు పరీక్షలపై పర్యవేక్షణ వంటి వ్యవహారాలలో కూడా సంస్థ తన పాత్రను బలంగా నిలబెట్టుకుంది. 1957 జూలై 29న స్థాపితమైన అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నేడు శాంతికోసం శాస్త్రీయంగా, నియంత్రితంగా అణుశక్తిని వినియోగించే దిశగా విశ్వ వ్యాప్తంగా మార్గనిర్దేశకంగా నిలుస్తోంది. శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించాలన్న సంకల్పాన్ని నెరవేర్చే దిశగా వ్యవహరించిన ఈ సంస్థ అణుశక్తికి కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది. నాశనానికి మార్గమైంది అన్న నెగిటివ్ అభిప్రాయాన్ని తొలగించి, శాంతి కోసం వినియోగించే శక్తిగా అణుశక్తిని మలచ గలమని ప్రపంచానికి చాటి చెప్పింది. శాస్త్రీయ విజ్ఞానాన్ని మానవ సంక్షేమానికి ఉపయోగించే దిశగా ఐఎఇఏ చేస్తున్న కృషి అభినందనీయం. భవిష్యత్ తరం అవసరాల కోసం భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, జాగ్రత్తగా అణుశక్తిని వినియోగించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ ఐఎఇఏ మానవాళికి సుస్థిర అభివృద్ధి దిశగా వెలుగు చూపుతున్నది.

రామ కిష్టయ్య సంగన భట్ల...


# అనివార్యమైన పులుల సంరక్షణ

29 జూలైన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం నిర్వహిస్తారు. పులుల ఆవాసాల రక్షణ, విస్తరణకు ప్రోత్సహించడానికి... పులుల పరిరక్షణపై అవగాహన ద్వారా పొందే మద్దతుకోసం 2010 నుండి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో జరిగిన పులుల సంరక్షణ సమావేశంలో ఈ అంతర్జాతీయ పులుల దినోత్సవం ప్రకటించ బడింది. పులుల సహజ ఆవాసాలను పరిరక్షించే విధంగా వ్యవస్థను ప్రోత్సహించడం, పులి సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచి వారినుండి సహాయాన్ని అందుకోవడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యం.ఈ దినాన్ని పురస్కరించుకొని పులుల సంరంక్షకణ, వాటి సంతతి వృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి ప్రణాళికలు ప్రభుత్వాలు సిద్ధం చేసుకుంటాయి. పులులు పుట్టాక... ఎక్కువ కాలం తమ తల్లిదండ్రులపై ఆధారపడవు. తమకు తమ కాళ్లపై తాము నిలబడటానికి ఇష్టపడతాయి. రెండేళ్లు కాగానే విడిగా వెళ్లిపోతాయి. మగ పులులకు మూడేళ్ల తర్వాత సెక్సువల్ మెచ్యూరిటీ వస్తుంది. ఆడ పులులకు నాలుగేళ్ల తర్వాత అది వస్తుంది. పులులు 20 ఏళ్ల దాకా బతుకుతాయి. పులి పిల్లలు పుట్టినప్పుడు వాటికి కళ్లు కనపడవు. తమ తల్లు నుంచి వచ్చే వాసనను బట్టీ తల్లిని అనుసరిస్తాయి. పులి పిల్లల్లో సగం ఆకలితో చనిపోతాయి. చలికి వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేక చనిపోతాయి. ప్రతీ పులికీ చారలు వేర్వేరుగా ఉంటాయి. మనుషుల్లో ఏ ఇద్దరికీ ఒకేలాంటి వేలి ముద్రలు ఉండనట్లే... ఏ రెండు పులులకూ ఒకేరకమైన చారలు ఉండవు. పులులు బాగా ఈదగలవు. ఆహారం కోసం చాలా దూరం ఈదుతూ వెళ్లగలవు. సింహాలు గుంపులుగా జీవిస్తాయి. పులులు విడివిడిగా జీవిస్తాయి. ప్రతీ పులీ తనకంటూ ప్రత్యేక ప్రాంతాన్ని ఎంచుకుంటుంది. బాగా పెరిగిన పులి 140 కేజీల నుంచి 300 కేజీల దాకా ఉంటుంది. పులులు గంటకు 65 కిలోమీటర్ల వేగంతో పరుగెడతాయి. పులుల పాదాల కింద మెత్తగా ఉండి, నడిచేటప్పుడు శబ్దం రాదు. వేటాడేటప్పుడు నిశ్శబ్దంగా వచ్చి పరుగెడతాయి.పులిని, 1986 నుండి ఐయుసిఎన్ రెడ్ జాబితాలో అంతరించిపోతున్న జాబితాలో చేర్చారు. గత 100 సంవత్సరాలలో, 97 శాతం అడవి పులులను ప్రపంచం కోల్పోయింది. 20వ శతాబ్దపు ప్రారంభంలో పులి లెక్కింపులో లక్ష ఉన్నట్లు తెలగా, 2013 లో 3274 కు తరువాత 2014 లో 3200 తగ్గిపోయాయి. మానవులు నగరాల విస్తరణ, వ్యవసాయం తదితర కారణాల వల్ల పులులు 93శాతం మేర సహజ ఆవాసం కోల్పోయాయి. అంతే కాకుండా, మానవ – వన్యప్రాణి సంఘర్షణ, వాతావరణ మార్పు కూడా పులుల జనాభా క్షీణతకు, మనుగడ నష్టానికి కారణాలు.ప్రపంచ దేశాల్లో, అత్యధిక సంఖ్యలో 2226 పులులతో భారత దేశం ఉంది. భారత దేశం తర్వాత 500 పులులతో మలేషియా అనుసరిస్తున్నది. 2004 లో 440 పులులతో మూడో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్, టైగర్ సెన్సస్ 2015 లో 106 కు పులుల జనాభా క్షీణతను చవిచూసింది. పులులు అంతరించి పోకుండా రక్షించడానికి 2010 లో రష్యాలోని సెయింట్ పీటర్స్బర్గ్ టైగర్ సమ్మిట్ వద్ద పులుల దినోత్సవం స్థాపించ బడింది. ఈ సమ్మిట్ 2022 కల్లా ప్రపంచ పులుల జనాభా రెట్టింపు చేసేందుకు ప్రతినపూనింది. జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ–ఎన్‌టీసీఏ) దేశవ్యాప్తంగా పులులను లెక్కిస్తుంది. రాష్ట్రాల్లోని అన్ని అడవుల్లో నాలుగేళ్లకో సారి ఈ గణన జరుగుతుంది. వన్యప్రాణుల గణాంక సేకరణ దేశంలోని అన్ని అటవీ ప్రాంతాల్లో జరుగుతుంది. అటవీ సిబ్బంది రోజూ సుమారు నాలుగు కిలోమీటర్లు నడుచు కుంటూ వెళ్లి, పులులతో పాటు ఇతర వన్యప్రాణుల ఆధారాలను అన్వేషిస్తారు. 2014 నుండి ఎన్‌టీసీఏ వన్యప్రాణుల లెక్కింపులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలను వాడుతోంది. వీటిని వన్యప్రాణులు తిరిగే ప్రదేశాల్లో ఎదురెదురుగా చెట్లకు అమరుస్తారు. ఒకటి నుంచి రెండు అడుగుల ఎత్తులో ఉంచే ఈ కెమెరాలు 24 గంటలూ వాటంతటవే పనిచేస్తాయి. చిత్రాల్లోని జంతువుల ఎత్తు, చారలు, నడకను పరిగణన లోకి తీసుకొని వాటి సంఖ్యను లెక్క గడతారు.భారత దేశంలో దాదాపు 3 వేల పులులు ఉన్నాయని లెక్కలు చెపు తున్నాయి. పులుల ఆవాసానికి ప్రపంచంలోనే భారత దేశం అనువైన ప్రాంతం. దేశంలో క్రమంగా పులుల జనాభా పెరిగి పోతోంది. 2006లో 1,411, 2010లో 1,726, 2014లో 2,226 పులులు ఉండగా, 2018లో ఆ సంఖ్య 2,967కు చేరుకుంది. ప్రతి నాలుగేండ్లకు ఒకసారి పులుల గణన చేపడుతారు. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. దేశంలోని అతిపెద్ద అభయారణ్యాల్లో ఒకటైన నాగార్జునసాగర్ – శ్రీశైలం పులుల అభయారణ్యంలో 2006లో 95 పులులు ఉండేవి. 2010లో వీటి సంఖ్య 72కు, 2014 నాటికి 68కి తగ్గింది. అయితే, 2018 లెక్కల్లో ఈ సంఖ్య పెరిగింది. రాచ ఠీవికి పెట్టింది పేరైన పులి భారతదేశ జాతీయ జంతువు.1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించిన భారత్ మరుసటి ఏడాది ప్రాజెక్ట్ టైగర్‌ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చింది. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ అడవుల్లో 26 పులులు ఉన్నట్లు తేలింది. గతంలో 20 పులులు ఉన్నట్లు ఓ అంచనా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ చేపట్టిన అటవీ రక్షణ చర్యల వల్లే పులుల సంఖ్య పెరిగేందుకు దోహద పడ్డాయి. తెలంగాణలో పులుల సంఖ్య పెంచే కార్యక్రమాలను రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడు తున్నారు. రాష్ట్రంలో కవ్వాల్, అమ్రాబాద్ రెండు అభయారణ్యాలున్నాయి. రాబోవు రోజుల్లో పులుల అభివృద్ధికి మరిన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమే కాకుండా వాటి రక్షణ కోసం వ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి,

చర్యలు తీసుకుంటున్నారు. పులి చర్మం, గోళ్ల కోసం వాటిని చంపే వారి పట్ల శిక్షలను కఠిన తరం చేసేందుకు కార్యాచరణ అనుసరిస్తున్నారు.




# జీవవైవిధ్యంతోనే మానవాళి మనుగడ


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

వన్యప్రాణుల్లో రాజసం, ఆహార్యంలో హుందాతనం, అమాయకత్వం, ఠీవి, చూపుల్లో స్ఫురద్రూపం, నడకలో గాంభీర్యం, పరుగులో వాయు వేగం, శరీరంలో శక్తి ఊట, దినచర్యలో చురుకుదనం లాంటి ప్రత్యేక లక్షణాలకు పర్యాయపదంగా పులి జాతి నిలుస్తున్నది. అడవికి రాజు సింహమే అయినప్పటికీ వేగంగా పరుగెత్తడంలో రారాజుగా పులి ముందున్నది. వన్యప్రాణులతో మమేకం అవుతూ, సహజీవనం చేస్తున్న పులి జాతిని “అంబరిల్లా స్పీసీస్ లేదా గొడుగు జాతి”గా కూడా పిలుస్తారు. అడవుల్లో శాకాహార జంతువులను తన ఆహారం కోసం వేటాడుతూ, ఆ జంతువుల జనాభాను పెరగకుండా చూస్తూ, హరిత వనాలను రక్షించే పరోక్ష విధులను పులులు నిర్వహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జూలై రోజున “అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే” పాటించడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాత పులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం” అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా కేవలం 13 దేశాల్లోనే పులులు ఉన్నాయి. ఇండియా(3,682 పులుల జనాభా), రష్యా (750), ఇండోనేషియా (400), నేపాల్(355), థాయిలాండ్ (189), భూటాన్ (151), మలేషియా (150), బంగ్లాదేశ్ (146), మియన్మార్(22), చైనా (20), వియత్నామ్(05), లావోస్ (02 పులులు) అనబడే దేశాల్లోనే పులులు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక పులుల జనాభా భారత్‌లో ఉన్నందున మన “జాతీయ జంతువు”గా “రాయల్ టైగర్”ను నిర్ణయించారు. భారత ప్రభుత్వ చొరవతో పులుల జాతిని సంరక్షించడానికి 1973లో “ప్రాజెక్ట్ టైగర్” 2006లో “జాతీయ పులుల సంరక్షణ అథారిటీ”లను స్థాపించడంతో పాటు 58 టైగర్ రిజర్వులను నిర్వహించడం జరుగుతోంది. భారత్‌లో 2014లో 2,236 పులులు, 2018లో 2,967 పులులు ఉండగా, 2022లో 3,682 పులుల జనాభా ఉన్నది. ప్రపంచ పులుల జనాభాలో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులుల జనాభా నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. చర్మం, గోళ్లు, దంతాలు, మాంసం, ఎముకలు, జుట్టు లాంటి అవయవాల కోసం పులులను అక్రమంగా వేటాడి చంపడం జరుగుతోంది. సగటున 15 ఏండ్లు బతికే పులుల బరువు 600 పౌండ్ల వరకు ఉంటుంది. నీటిలో ఈదగలిగే సామర్థ్యం కలిగిన పులులు ఒక పూట 88 పౌండ్ల మాంసం తినగలుగుతాయి. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తున్న నవ్య మానవాళి, అవి మానవ ఆవాసాల్లోకి రావడం, సాధు జంతువులపై దాడి చేయడం, మానవులపై సహితం దాడి చేయడంతో మనం నేడు తగిన మూల్యం చెల్లించుకుంటున్నది.

# సర్పపూజకు ఉద్దిష్టమైనది నాగ పంచమి

శ్రావణ శుక్ల పక్ష పంచ మిని “నాగ పంచమి” లేదా “నాగుల పంచమి”గా పిలుస్తారు. ఇది సర్పపూజ ఉద్దిష్టమైన దినం. నాగులకు, ఆంధ్రులకు ప్రాచీన కాలమునుండి విశేష సంబంధముంది. భారతావనిలో అనేక ప్రదేశాలలో నాగజాతి వారున్నట్లు చరిత్ర చెబుతున్నది.

కాశ్మీర రాజులు తాము కర్కోటక నాగరాజు సంతతి వారమని చెప్పుకునే వారు. నాగపూరు రాజన్యులు తాము పుండరీక నాగరాజు సంతతికి చెందిన వార మని ప్రకటించుకునే వారు. ఆంధ్రులూ నాగజాతి వారనే వాదన కూడా లేకపోలేదు. బౌద్ధ ధర్మమంటే నాగులకు అనురక్తి ఉన్నట్లు, బుద్ధునికి పరమ భక్తులు నాగులు బౌద్ధాన్ని ఆదరించి, అవలంబించారని, బౌద్ధ వాఙ్మయంలో అనేక గాథలు తెలుపుతున్నాయి. ఏలాపత్ర నాగుడు, ముచిలింద నాగుడు మొదలైన వారు బౌద్ధ గాథలలో ప్రసిద్ధులు. దిక్కులను పాలించే లోకపాలకులకు, నాగులకు సంబంధమున్నట్లు బౌద్ధుల విశ్వాసం. శివుడు పార్వతికి నాగ పంచమి పర్వాన్ని గురించి చెప్పినట్లు పురాణ కథనం. అమరావతి, నాగార్జున కొండతో పాటు అవిభక్త కరీంనగర్ జిల్లాలోని ప్రాచీనమైన ధూళి కట్ట తదితర ప్రాంతాలలో బౌద్ధ శిల్పాలలో నాగరాజ, నాగిమల చిత్రాలున్నాయి. ప్రాచీనాంధ్రులు నాగులను కటి ప్రదేశం నుండి పైభాగమంతా మనిషి రూపంలో, క్రింది భాగమంతా సర్పరూపాలలో చెక్కారు. నాగరాజు చిత్రాలకు తలపైన ఐదు పడగలుంటాయి. నాగినికి ఒక్కటే పడగ. భారతావనిలో నాగపూజ ఆదినుండీ ఆచరణలో ఉంది. గౌతముడు తన గృహ్యా సూత్రాలలో పేర్కొనగా, యజ్ఞ మంత్రాలలో నాగుల స్తుతి పేర్కొనబడింది. నాగశిలలు, నాగ కల్లు, ప్రతిమలు ప్రతి చోట దర్శన మిస్తాయి. పుట్టిన బిడ్డలు చనిపోతుంటే సంతానం నిలవడానికి నాగ ప్రతిష్ఠలు చేయడం ఆరాధించడం ఆచారంగా ఉంది. ఆదినుండీ ఆంధ్రులు నాగారాధకులుగా ఉన్నారు. ఆది శేషుడు భూభారాన్ని నిర్వహించడానికి, తమకు సేవ చేయడాన్ని మెచ్చిన విష్ణుమూర్తి, వరం కోరుకొమ్మనగా, తనను పంచమినాడు పూజించే వరమీయమని శేషుడు కోరుకున్నట్లు, విష్ణువు అట్లే వరమిచ్చి, పంచమి నాటి పూజ వల్ల సర్ప భయముండనట్లు వరమిచ్చినట్లు పురాణాధారం. పర్వదినం నాడు ఇంటి గడపలకు ఇరు పక్కలా గోమయంతో నాగుల మూర్తులు ప్రతిష్ఠించి, 12ఏళ్ళు విడవకుండా వ్రతాన్ని ఆచరిస్తే గొప్ప పుణ్యం. ఐదు తలల పాములను వెండితో గాని, మట్టితోనైనా చేసి పూజించడం ఆహారం. చెవిలో చీము పట్టినా, వినపడక పోయినా, చెవులను బంగారు, వెండితో చేయించి శివాలయాలకు సమర్పించడం పరిపాటిగా ఉంది. నాగపంచమినాడు బతికి ఉన్న పామును చూస్తే ఆ దృష్టమని భక్తుల విశ్వాసం. అనంత, వాసుకి, శేష, పద్మనాభ, కంబల, కర్ణాటక, అశ్వతర, ధృతరాష్ట్ర, శంఖపాల, కాళీయ, తక్షక, పింగళి అని 12రకాల సర్పాలను ఒకొక్క నెలలో పూజించడం ప్రాచీన సాంప్రదాయంగా ఉండేది. ప్రపంచంలో శాస్త్రవేత్తలకు తెలిసిన దాదాపు అన్ని రకాల పాములున్న దేశం భారత దేశమే. తమిళులు శ్రావణ శుద్ధ పంచమి నాడే నాగపూజలు చేస్తారు.

# అనుమతులు లేని బడి.. విద్యార్థులు పాలిట శాపమేన.?

- నామమాత్రపు నోటీసులతోనే పరిమితం అవుతున్న విద్యాశాఖ అధికారుల చర్యలు
- నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేని పాఠశాలపై కలెక్టర్ స్పందిస్తారా..?
- గత సంవత్సరం ఎలాంటి అనుమతులు రాకముందే అన్ని తరగతుల నిర్వహణ..



భద్రాద్రి కొత్తగూడెం జులై 28 (వుదయం ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలో విద్యాశాఖ అధికారుల అనుమతులు లేకున్నా అండ 'వుంటే' 'కొండ' బద్దలు కొట్టొచ్చు అన్న రీతిలో విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలల్లో అనుమతులు లేని తరగతులను నిర్వహిస్తూ అధికారుల నోటీసులను సైతం గాలికి వదిలేస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు నోరు మెదపని వైనం.కొత్తగా ఒక పాఠశాలను ప్రారంభించాలంటే తనిఖీ ఫీజు, డిపాజిట్ బడి ప్రాంగణం విస్తీర్ణాన్ని బట్టి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు వివిధ ప్రభుత్వ శాఖలకు ఫీజు చెల్లించాలి. అగ్ని మాపక శాఖ ఎన్ఓసి, ట్రాఫిక్ పోలీసుల క్లియరెన్స్, శానిటరీ సర్టిఫికెట్, పాఠశాల భవనం పటిష్టత ధ్రువ పత్రాలు పొందాలి. ఒకసారి అనుమతి పొందితే పదేళ్ల వరకూ గడువు ఉంటుంది. గుర్తింపు లేని బడులకు విద్యా హక్కు చట్టం ప్రకారం రూ.లక్ష జరిమానా విధించవచ్చు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించే విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా వారు చేర్పించే పాఠశాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అని తెలుసుకున్న తర్వాతే పిల్లల్ని పాఠశాలల్లో చేర్పించాలని పిల్లల భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని విద్యాశాఖ అధికారులు పలుమార్లు సూచిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల యాజమాన్యం చెప్పిన విషయాలే గుడ్డిగా నమ్మి వాన పోతు వారు చెమటోర్చి కష్టపడి సంపాదించిన సొమ్మును వేళల్లో ఫీజులు కడుతూ తమ పిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి తీసుకెళు_న్నారు... వివరాల్లోకి వెళితే చుంచుపల్లి మండల పరిధిలో గల శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలలో 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు విద్యాశాఖ నుండి అనుమతులు తీసుకున్నారు. కానీ శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం అక్కడితో ఆగకుండా అనుమతులు లేని తరగతులను నిర్వహిస్తే మహా అయితే అధికారులు నామవాత్రపు నోటీసులు ఇస్తారు. అంతకుమించి మమ్మల్ని ఆపే దమ్ము ఎవరికీ ఉంది అన్న రీతిలో అనుమతులు లేని 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు తరగతులను నిర్వహిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారమే ధ్యేయంగా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారు. ఇలా అనుమతులు లేని తరగతులను నిర్వహిస్తూ ప్రభుత్వానికి చెల్లించవలసిన చలానాలను చెల్లించకుండా దొంగ చాటున వ్యాపారాన్ని నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో గండి కొడుతున్న అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అధికారుల పర్యవేక్షణలో లోపం ఉందా లేదా అధికారులు చెప్తున్నా యాజమాన్యం పట్టించుకోవట్లేదా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. పాఠశాలలు ప్రారంభంలోనే అనుమతులు లేని తరగతులను నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు పాఠశాలల ప్రారంభం నుంచి ప్రతిరోజు అనుమతులు లేని తరగతులు నిర్వహిస్తున్న నామమాత్రపు తనిఖీలు చేస్తూ అక్కడ ఎలాంటి తరగతులు నిర్వహించట్లేదన్నట్లుగా వెనుకేసుకొరావడం వెనక ఉన్న అంతర్యం ఏమిటో అని ప్రజలు




చర్చించుకుంటున్నారు. గత సంవత్సరం 2024-25 విద్య సంవత్సరంలో కూడా పాఠశాలను ప్రారంభించడానికి అనుమతులు రాకముందే పాఠశాల భవనానికి ఎలాంటి బోర్డు పెట్టకుండా తరగతులను నిర్వహించిన వారిపై నోటీసులు ఇవ్వడమే తప్ప సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇదంతా మామూళ్ల మత్తులో నామమాత్రపు నోటీసులతో అధికారులు పాఠశాల యాజమాన్యానికి అండగా ఉంటున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కనీసం 2025 -26 విద్యా సంవత్సరంలో నైనా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేని తరగతులను యాజమాన్యం ఇష్టారాజ్యంగా నిర్వహిస్తు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పాఠశాలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి అనుమతులు లేని తరగతులను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలాజీని చరవాణిలో వివరణ కోరగా..!**

అనుమతులు లేని తరగతులను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పై చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నీ వుదయం ప్రతినిధి వివరణ కోరగా శ్రీ చైతన్య పాఠశాలలో అనుమతులు లేని తరగతులను నిర్వహిస్తున్నారని మూడుసార్లు నోటీసులు జారీ చేసాము కానీ ఇప్పుడు ఆ పాఠశాలలో ఎలాంటి అనుమతులు లేని తరగతులను నిర్వహించట్లేదు అని చెప్పగా వుదయం ప్రతినిధి అలా ఏమీ లేదు ప్రతిరోజు లాగే ఈరోజు కూడా అనుమతులు లేని తరగతులను నిర్వహిస్తున్నారు. దీనిపై వేము వార్త వేయాలనుకుంటున్నాం అని చెప్పగా అవునా అలా అయితే మీరు వార్త పెట్టుకోవచ్చు అని అనడం గమనార్హం.




# ఆగస్టు 7న గోవాలో జాతీయ ఓబీసీ మహాసభ

**– బిసి మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి**



హనుమకొండ, జూలై 28(వుదయం జిల్లా ప్రతినిధి): దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి, బీసీ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణను దేశవ్యాప్తంగా రూపొందించడానికి ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బిసి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మెల శోభారాణి తెలిపారు. ఆదివారం గోపాలపురం జవహర్ కాలనీలో మహాసభ వాల్ పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. శోభరాణి మాట్లాడతు దేశవ్యాప్తంగా బీసీ సంఘాలుగా తాము చేసిన మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేయడానికి ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని, ఇదే సమయంలో కులగణనకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించి 2026లోనే కులగణనను పూర్తి చేయాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం సబ్ కోటా కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసి కులగణన ఆధారంగా జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను పెంచుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకే కల్పించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన విద్యా, ఉద్యోగాలలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని దీనిని సరిదిద్దే భాద్యత ప్రభుత్వాలు తీసుకోవాలని సూచించారు. సామాజిక రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి విధించి, బీసీలపై క్రిమిలేయర్ విధించి, బీసీ రిజర్వేషన్లకు గండి కొడుతున్న ప్రభుత్వాలు, అగ్రవర్ణ పేదల పేరుతో రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలాంటి కమిషన్ సిఫార్సులు లేకుండా రాత్రికి రాత్రే 48 గంటల్లోగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చి, బీసీ రిజర్వేషన్లను మాత్రం జనాభా దామాషా ప్రకారం పెంచడానికి 9వ షెడ్యూల్లో మాత్రం చేర్చడం లేదని ఆయన మండిపడ్డారు. గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ ద్వారా, ఓటు మాదే..సీటు మాదే..ఢిల్లీ పీఠం మాదే అనే నినాదంతో ముందుకు వెళ్లనున్నట్లు శోభరాణి తెలిపారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యక్షురాలు తంగేళ్ల పల్లి అరుణ, మహిళా నాయకురాలు కన్నమ్మ, ఎడెడ్ల విజయ, సునీత, భాగ్య, చెరుకు సరిత, పిట్టల వసంత, రత్న పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలి

ఆదిలాబాద్, జూలై 28(వుదయం ప్రతినిధి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని, వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ లోని కేజీబీవీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి అని సూచించారు. ప్రణాళిక బద్ధమైన ప్రయత్నంతో ప్రతీది సాధించవచ్చని తెలిపారు. ప్రపంచంతో పోటీపడి ఉన్నత స్థానాలను చేరుకోవాలని అన్నారు. మతపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# శ్రావణమాసం.. శివాలయాలకు భక్తుల రద్దీ

బోథ్, జూలై 28(వుదయం ప్రతినిధి): శ్రావణ మాసంలో తొలి సోమవారం ఆదిలాబాద్‌లోని ప్రసిద్ధ ఆలయాల్లో భక్తుల తాకిడి కనిపించింది. పట్టణంలోని గంగపుత్ర శివాలయానికి భక్తులు బారులు తీరారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజాది క్రతువులతో భోలా శంకరుడిని ఆరాధించారు. శివలింగాలను బిల్వ పత్రంతో పూజించి, పాలతో అభిషేకించి మొక్కులు చెల్లించుకున్నారు. ఓం నమ: శివాయ నామస్మరణతో శైవక్షేత్రాలన్నీ మారుమోగాయి. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# పారదర్శకంగా ఆడిట్ జరుగుతుంది

ముథోల్, జూలై 28(వుదయం ప్రతినిధి): జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై పారదర్శకంగా ఆడిట్ జరుగుతుందని రాష్ట్ర ఆడిట్ అధికారి వేణు అన్నారు. సోమవారం జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో ఈజీఎస్ సిబ్బంది, కూలీలు ర్యాలీ నిర్వహించారు. అలాగే కలమడుగు గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో చేపట్టిన పనులపై అధికారులు తనిఖీ నిర్వహించి వివరాలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి



లక్షెట్టిపేట, జులై 28 (వుదయం ప్రతినిధి): సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ వైద్యులకు సూచించారు. సోమవారం పట్టణంలోని స్థానిక ముప్పై పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వంటి వాటిపై నిర్లక్ష్యంగా ఉండకూడదని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ కు సూచించారు.గైనకాలజిస్ట్, స్కానింగ్, ఇతర టెస్ట్ లు అన్ని అందుబాటులో ఉన్నాయని వివరించారు. నూతన ఆసుపత్రిలో ఉన్నటువంటి సిబ్బంది కొరతను జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకుని అతి త్వరలో భర్తీ చేస్తామన్నారు. అనంతరం పలు వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, డాక్టర్స్ సురేష్, సిబ్బంది ఉన్నారు.

# నారాయణపేట రాజకీయం బలహీనమైనది
## పాలకులు చిత్తశుద్ధితో రైతులకు న్యాయం చేయాలి

**పాలమూరు అధ్యాయన వేదిక**




నారాయణపేట జూలై 28(వుదయం ప్రతినిధి) నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేని బలహీనమైన రాజకీయం నారాయణపేటలో కొనసాగుతుందని పాలమూరు అధ్యయన వేదిక నాయకులు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాలమూరు అధ్యాయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, నాయకులు వెంకట్ రాములు, సుదర్శన్, రైతులు గోపాల్ రెడ్డి, తరుణ్ రెడ్డి,రవి కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో రైతులకు న్యాయం చేయకుండా పూర్తిస్థాయిలో మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. కాగా భూ నిర్వాసితులకు కేవలం 14 లక్షల రూపాయలు మాత్రమే అందించడంలో అర్థం ఏముందని వారు ప్రశ్నించారు. రైతు కంట కన్నీరు పెట్టి వారి భూములను లాక్కుంటున్నారని రైతులు ఏడ్చిన రాజ్యం ఎక్కడ కూడా అభివృద్ధి చెందాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల అభిప్రాయాలు లేకుండా వారి భూములను కేవలం 14 లక్షల రూపాయలు విలువ కట్టి అన్యాయంగా తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. రైతులకు న్యాయం జరగాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాగా జీవో నెంబర్ 69 ప్రకారం ఈ ప్రాజెక్టను సాధించామని పాలకులు చిత్తశుద్ధితో రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులను భయభ్రాంతులకు గురి చేసి వారు భూములను తీసుకోవడం వారి పాలనకే సిగ్గుచేటని వారు ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రైతులచే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలి.

**అసెంబ్లీలో చట్టం చేయాలి.**
**వికలాంగుల మండల అధ్యక్షుడు శంకర్.**




ఖానాపురం జూలై 28(వుదయం ప్రతినిధి): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించే విధంగా అసెంబ్లీలో చట్టం తయారు చేయాలని వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు మేరుగు శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నంగునూరి రమేష్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నుంచే వికలాంగులకు అధిక ప్రాధాన్యత కల్పించే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని వికలాంగుల సమస్యలను రాతపూర్వకంగా తాహసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు కోగంటి ప్రభాకర్ రావు, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు.




ఖానాపురం జూలై 28(వుదయం ప్రతినిధి): నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం ధర్మరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనుకటి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి మండల కార్య నిర్వాహన అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్ తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నున్నారు, గౌరవ అధ్యక్షులు తేజావత్ బిచ్చునాయక్, తండ గుట్టయ్య, అధ్యక్షుడు కొనుకటి రాజు, ఉపాధ్యక్షులు అర్కాల నరసింహస్వామి, తండ రమేష్,

ప్రధాన కార్యదర్శి లె%శీ%కలపెల్లి రవి, సహాయ కార్యదర్శి మాట్రాజు సోమయ్య, కోశాధికారి తండ వెంకన్న, సోషల్ మీడియా ఇన్చార్జ్ ముంజాల సంజీవగౌడ్, చేపూరి శరత్ తోపాటు 10 మందిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, నాయకుడు గోనే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తాం..

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**

మంచిర్యాల జిల్లా ,జూలై 28(వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం, దండేపల్లి మండల వాసులు లక్షెట్టిపేట నుండి దండేపల్లి, జన్నారం మీదుగా నిర్మల్, ఆదిలాబాద్ రాష్ట్ర రహదారులపై పగటివేల భారీ వాహనాల రాకపోకలపై రాష్ట్ర అటవీ శాఖ విధించిన నిషేధాన్ని ఎత్తివేసేలా చర్యలు తీసుకొని మండలాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం కన్నేపల్లి గ్రామస్తులు కన్నేపల్లి, ముత్తాపూర్, అంకన్నపేట శివారులలో గల సీలింగ్, అసైన్డ్, ఇనాం, లావుని, ప్రభుత్వ భూములను పొందిన వాటికంటే ఎక్కువగా భూమి అనుభవిస్తున్న వారి భూముల కొలతలు చేయించి నిరుపేదలైన తమకు వ్యవసాయం చేసుకునేందుకు జీవనాధారం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం టేకుల బస్తీకి చెందిన తోట పోచన్న తనకు గల భూమిలో వేరొక వ్యక్తి ఇల్లు ఉన్నట్లుగా తప్పుడు సమాచారంతో



ఇంటి నెంబరు పొంది పట్టా తీసుకున్నాడని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ తన తండ్రి పేరిట కాంబోజి పేట శివారులో భూమి ఉంది, ఇట్టి భూమిని తమకు తెలియకుండా వేరొకరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తన పేరిట విరాసత్ పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన ముక్కిడి మల్లయ్య, ఏనుగు జనార్దన్ రెడ్డి రాళ్లవాగు ప్రాజెక్ట్ క్రింద కాలువ నిర్మాణం లో తమ భూమి పోయిందని, నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన రాదండి లావణ్య తన పేరిట చెన్నూర్ శివారులో గల భూమిలో కొందరు అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని,

ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామస్తులు తమ దరఖాస్తులో తమ గ్రామ ఊర చెరువుకు చేపల పెంపకానికి వేలం పాట నిర్వహించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మొహమ్మద్ నిక్షత్ తబస్సుమ్ తాము 12 సం.ల క్రితం పెద్దపల్లి పట్టణానికి వచ్చామని, తమ రేషన్ కార్డు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 72 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 28(వుదయం ప్రతినిధి): సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (80) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత

**ప్రజలు స్వచ్ఛతపై దృష్టి సారించాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 28(వుదయం ప్రతినిధి): సోమవారం కూకట్ పల్లి మండలం మూసాపేట్ లోని యూపీహెచ్ఎస్ సెంటర్ ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఉమా గౌరీతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. రోజుకు ఎంతమంది ఓపి పేషెంట్లు వస్తారని వారి నమోదు ఏవిధంగా రిజిస్టర్ చేస్తున్నారని ఆన్లైన్లో పరిశీలించారు. %ూచీజ, ధ్రీ, ాఖ+ూ=% పరీక్షలు పేషెంట్లు రెగ్యులర్ గా వస్తున్నారా అని సీజనల్ వ్యాధులపై ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారా అని, డెంగ్యూ పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. పేషంట్ల ఓపి నమోదు రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పేషంట్లు వస్తున్నారని అడిగారు. సరిపడా మెడిసిన్ అందుబాటులో ఉంటున్నాయా అని, మందులను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని కలెక్టరు సూచించారు. టిబి, ల్యాప్రోసి పేషంట్లు ఎంత మంది ఉన్నారని, ఎన్ సిడి కేసులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.



అనంతరం ల్యాబ్ ను పరిశీలించిరోజుకు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టరు అడిగారు. యూపీహెచ్ఎస్ బోర్డు పేరు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా పెట్టాలని కలెక్టరు మెడికల్ ఆఫీసర్ కు సూచించారు.

# ప్రతి డెలివరీ ప్రభుత్వ ఆసుపత్రిలో లేదా జిల్లా ఆస్పత్రిలో కావాలి

**ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య కిరణ్ మై**

గద్వాల జులై 28 (వుదయం ప్రతినిధి)గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేరు పరిధిలో ఉన్న జమ్మిచెడు సబ్ సెంటర్ ను ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యా కిరణ్ సోమవారం సందర్శించారు. సబ్ సెంటర్ రికార్డ్స్, ఆశా రికార్డులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా అన్ని ఆరోగ్య కార్యక్రమాల యందు అవగాహన ఉండాలని, గ్రామాల యందు ఉన్న గర్భిణీ స్త్రీల హిమోగ్లోబిన్ పర్సంటేజ్ 10 నుండి 12 గ్రాములు ఉండేటట్టు చూసుకోవాలని ప్రతి గర్భిణీ పిహెచ్సి, సబ్ సెంటర్ జిల్లా ఆసుపత్రి నందు డెలివరీలకు తీసుకొని వెళ్లాలని, అదేవిధంగా జిల్లా ఆస్పత్రిలో ఉన్న, మెంటల్ హెల్త్, వెల్డర్లీ కేర్, ఎన్సిడి ఫాలోప్స్, సర్వేకల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్,



చేపించాలని ఈ సందర్భంగా సిబ్బందికి తెలియజేశారు. త్వరలో ఎన్సిడి స్క్రీనింగ్ మొదలవుతుందని తెలిపారు. విహెచ్ఆర్ రిజిస్టర్ నందు 30 ం వారికి అందరికీ స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్సిడీ సమన్వయ కార్యకర్త శ్యాంసుందర్, ఎమ్ ఎల్ హెచ్ పి ప్రేమలత, ఏఎన్ఎం శోభారాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలక పాత్ర

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

వెల్దండ జూలై 28 (వు దయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రివర్యులు సూదిని జైపాల్ రెడ్డి కీలకపాత్ర పోషించారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరియు కోట ) చౌరస్తాలో జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి రాజకీయాలకి వన్నెతెచ్చిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి అత్యంత సన్నిహితులు మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆనంద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ ఉమా సంజీవ యాదవ్,, రామచంద్ర రెడ్డి, షాన్ వాజ్ ఖాన్, పర్వత్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, శేఖర్, పుల్లయ్య, కేశమల్ల కృష్ణ, ఎర్ర శీను, శ్రీనివాస్ యాదవ్, సమీర్ బాబా, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఏర్వేడు మండల సిపిఐ కార్యదర్శిగా సర్దార్ శివ, సహాయ కార్యదర్శిగా రమేష్

**–సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ప్రకటన**




తిరుపతి, జూలై 28 (వుదయం ప్రతినిధి).భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పేడు మండల మహాసభ సర్దార్ శివ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాధ రెడ్డి గారు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి మురళి పాల్గొని ప్రసంగించారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పేడు మండల మహాసభలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పేడు మండల సిపిఐ కార్యదర్శిగా సర్ధార్ శివ, సహాయ కార్యదర్శిగా రమేష్ వీరితో పాటు 9 మందితో కమిటీ ఎన్నుకున్నట్లు నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ప్రకటన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ప్రజల పక్షాన అగ్రభాగాన ఉంటూ రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిదంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక, వ్యతిరేక విధానాలు పైన సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పోరాటాలకు అండగా సిపిఐ నిలుస్తుందని తెలిపారు. ఈ మహాసభలో 09 మందిని ఏర్పేడు మండల సిపిఐ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**డాక్టర్. భరత్**

అలంపూర్ జూలై 28(వుదయం ప్రతినిధి) సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని డా.భరత్ అన్నారు. సోమవారం అలంపూర్ మండలం క్యాతూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బీసీ బాయ్స్ హాస్టల్ లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరం హాస్టల్లో ఉన్న 120 మంది బాలుర ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షలలో 22 మంది బాలురకు తగిన విధంగా వైద్య చికిత్సలు అందించామని తెలిపారు. అనంతరం జూనియర్ కాలేజీ బాయ్స్ హాస్టల్లో ఉన్న 20 మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో సాధారణంగా కనిపించే మలేరియా, డెంగ్యూ, చికెన్



గున్యా వంటి వ్యాధుల లక్షణాలు, అవి ఎలా వ్యాపిస్తాయో, రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించబడిందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మాస్కులు, శుభ్రమైన నీటి వినియోగం, సరైన ఆహారం, తగిన విశ్రాంతి వంటి అంశాలపై అవగాహన ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శేఖర్, మల్టీ పర్పస్ హెల్త్ ఆఫీసర్ బి. సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఓటు హక్కుతో కమిటీలు నియామకం.

**మోడల్ స్కూల్ కాలేజీ విద్యార్థులు.**
**ప్రిన్సిపల్ పెరక సునీత.**





ఖానాపురం జూలై 28(వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామ శివారులోని మోడల్ స్కూల్ లోని జూనియర్ కాలేజీలోని హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కల్చరల్ కమిటీ, డిసిప్లిన్ కమిటీ, స్పోర్ట్స్ కమిటీలను విద్యార్థులు ఓటు హక్కుతో కమిటీల నియామకం చేసి విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించడం చాలా సంతృప్తిగా ఉందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పెరక సునీత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ గురించి విద్యార్థులకు చిన్ననాటి నుంచి అవగాహన ఏర్పరచుకోవాలని తెలుపుతూ, పోలింగ్ అధికారులుగా బూతు ఏజెంట్లు వంటి బాధ్యతలను విద్యార్థులు నిర్వహించడం విద్యార్థులకు సోషల్ బోధించే ఉపాధ్యాయులు విద్యార్థుల కమిటీలను ఎలక్షన్ ద్వారా నియామకం చేయడం విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి శ్రావణ సోమవారం పర్వదినం సందర్భంగా గోపూజ

**శివాలయమును సందర్శించిన హుజూర్నగర్ సీనియర్ సివిల్ జడ్జ్**

మేల్ల చెరువు /హుజూర్నగర్ జులై 28 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసినటువంటి శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రావణమాసం పర్వదినం సందర్భంగా మొదటి సోమవారం గణపతి పూజ, పుణ్యా వచనము, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర నామార్చన, మహా లింగార్చన, పుష్పార్చన, అనంతరము గోపూజ నిర్వహించడం జరిగినది.



తదుపరి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల.శంబిరెడ్డి, రేవియేషన్ కమిటీ చైర్మన్ శాగంరెడ్డి.శ%శీ%బిరెడ్డి, కమిటీ సభ్యులు కర్నాటి.సత్యనారాయణరెడ్డి, కమతం.శ్రీనివాసరావు, చిన్నపంగు.చిన్నబాబు, హుజూర్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, దేవాలయ సిబ్బంది కే.కొండారెడ్డి, నరసింహారెడ్డి అర్చకులు విష్ణువర్ధన్ శర్మ, ధనంజయ శర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలి

మేళ్లచెరువు/ హుజూర్నగర్ జులై 28 (వుదయం ప్రతినిధి): వచ్చేనెల మూడో తేదీన హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధనకై, తలపెట్టిన వైశ్య రాజకీయ రణభేరి మహాసభలో ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వరగాని నాగరాజు నివాసంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మేమెంతో మాకంత అనే నినాదంతో రాజకీయ రణభేరిలో తమ గొంతుకను వినిపిస్తామని, ఆయన అన్నారు రాష్ట్ర



జిల్లా మండల గ్రామస్థాయిలో తమకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు చేపట్టిన రణభేరిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వరగాని నాగరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్య వైశ్యులు రాజకీయంగా చైతన్యమై వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీచేసి తమ సత్తా నిరూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు గరినే లోశ్రీధర్,ఓరుగంటి పురుషోత్తం, నూనె నాగన్న మేళ్లచెరువు ఆర్యవైశ్య నాయకులు గోళ్ళ సంగయ్య, కొప్పురావూరి విజయశంకర్,నాళ్ల రామారావు, ఓరుగంటి నరసింహారావు,నకరికంటి గురునాథం, కటకం కేశవరావు, తవ్వా ధనుంజయ, ఊటుకూరు లక్ష్మీపతి,గుండా మోహన్ రావు,బొడ్డు మల్లికార్జున్,వంగవీటి సాయిబాబా మారం ప్రసాదరావు గోళ్ళ సతీష్ , రాచమడుగు సుధాకర్, దామెర సాయి, వంకాయల గురునాథం, చెక్క గోపి, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## గంగిశెట్టి వెంకటయ్యకు నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి జులై 28 (వుదయం ప్రతినిధి):మండలం,మైలారం గ్రామానికి చెందిన గంగిశెట్టి వెంకటయ్య ,ఆనారోగ్యంతో తొర్రూర్ పట్టణంలోని వారి నివాసంలో మరణించగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి , టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మైలారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ లేతకుల సుమతి–యాదవ రెడ్డి, మండల నాయకులు ఉల్లెంగుల నర్సయ్య,చిర్ర మల్లయ్య,తుమ్మ భూపాల్ రెడ్డి,పరుపాటి రాజిరెడ్డి, పగిడిపల్లి భీమారెడ్డి,బొమ్మినేని రాజన్న,కోలా అనిల్,చిర్ర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఉమ్మడి కరీంనగర్ ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్**
**చొప్పదండి 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ**

చొప్పదండి, జూలై 28( వుదయం విలేకరి )క్షతగాత్రులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని,108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ పేర్కొన్నారు. సోమవారం చొప్పదండి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను జిల్లా మేనేజర్ ఇమ్రాన్ తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లో వైద్య పరికరాల పనితీరు, ఔషధాల పరిశీలన, రికార్డుల తనిఖీ నిర్వహించి క్షతగాత్రులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు. వర్షాకాలంలో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంకితభావంతో పని చేసే ప్రతి ఉద్యోగికి గుర్తింపు అంకితభావంతో పనిచేసే ప్రతి ఉద్యోగికి గుర్తింపు ఉంటుందని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ అన్నారు.



చొప్పదండి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ లో పైలట్ లుగా విధులు నిర్వహిస్తున్న దీకొండ సుధాకర్, ఎనగందుల శ్రీనివాస్ లకు స్టార్ పైలెట్ లు గా గ్రీన్ హెల్త్ సర్వీసెస్ జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ గుర్తించడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ ఇమ్రాన్ తో కలిసి ప్రశంసా పత్రాలను ఇరువురి పైలెట్లకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ఉద్యోగాలకన్నా 108 లో విధులు నిర్వహించడం భిన్నమని సేవా దృక్పథం, అంకితభావంతో పని చేయడం 108 సిబ్బందికే చెల్లుతుందని అన్నారు. చొప్పదండి 108సేవల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మురళి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబాయి డయాగ్నోస్టిక్ ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి జూలై 28 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామంలో ముంబాయి దయాగ్నోస్టిక్ ను సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ముంబాయి దయాగ్నోస్టిక్ నిర్వాహకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాలొన్నారు

## గురుకుల విద్యార్థులను సొంత జిల్లాలో చదువు కొనుటకు అనుమతి ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన ప్రజాసంఘాల నాయకులు**

అలంపూర్ జూలై 28(వుదయం ప్రతినిధి) గురుకుల విద్యార్థులను వారి వారి జిల్లాలోనే చదువుకొనుటకు అనుమతి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్రం అన్ని గురుకుల విద్యాలయాల లో ఈ విద్యా సంవత్సరం ప్రకటించిన ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ వారికి సీట్లను వేరే జిల్లాలకు అనగా సుమార్ ఐదు వందల కిలోమీటర్లు కు పైనే వేయడం వల్ల అక్కడి వాతావరణము పరిస్థితులు అనుకూలించనందు వల్ల చాలామంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు. ముఖ్యంగా ఐదవ తరగతి విద్యార్థులు చాలా మంది వారి స్కూల్లకు వెళ్లడం లేదు. ఇట్టి విషయాన్ని మీ కలెక్టర్ దృష్టికి తీసుకు వస్తున్నామని తెలిపారు. కనుక ఇట్టి విషయాన్ని పై అధికారులకు తెలిపి మానవతా దృక్పథంతో ఆలోచించి విద్యార్థులకు వారి వారి జిల్లాలోనే సీట్లు కేటాయించి వారి యొక్క




విద్యాభివృద్ధికి తోడ్పడగలరని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి సత్వరమే మార్చుకొనుటకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుచున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోళ్ల మహేష్, మంద సత్యం, నాగర్ దొడ్డి వెంకట రాములు, ప్రజా సంఘ నాయకులు నరసింహ, అతుకుర్ రహిమాన్, యునుస్, షరీఫ్, స్వాగతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

వైరా, జూలై 28(వుదయం ప్రతినిధి): వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో సోషల్ వర్కర్ లతీఫ్ ఆధ్వర్యంలో వైరా మండలం ముసలమడుగు ఎంపీయుపీ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు సోమవారం అందజేసినారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు. షర్మిల, ఉషారాణి, సత్తనపల్లి, నరసింహారావు, సిహెచ్ శ్రీనివాస్, షేక్ సైదా కండక్టర్, షేక్ పీర్ సాహెబ్, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాల నేపధ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

ములుగు, జూలై 28(వుదయం ప్రతినిధి): ములుగు జిల్లా లో మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో కన్నాయిగూడెం మండలంలో సోమవారం ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఛత్తీస్గఢ్ నుంచి కన్నాయిగూడెం ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# ప్రజావాణిలో పలు సమస్యలపై అదనపు కలెక్టర్ కు వినతిపత్రం

## సమస్యలను త్వరగా పరిష్కరించాలి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం జులై 28(వుదయం ప్రతినిధి) (ప్రతినిధి)సోమవారం రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పలు సమస్యలపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందజేశారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ ఏరియాలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ లు సరిగా పనిచేయకపోవడం వలన ట్రాఫిక్ కి అంతరాయం కలగడమే కాకుండా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నందున ట్రాఫిక్ సిగ్నల్ మరమ్మతు పనులు చేయాలని కోరుతూ రామవరం సెంటర్లో ఆవులు పగలు ,
రాత్రి తేడా లేకుండా ప్రధాన రహదారిపై పదుల సంఖ్యలో ఉండటం వలన రోజురోజుకీ ప్రమాదాల సంఖ్య పెరిగిపోతున్నందున వాహనదారులకు రహదారిపై ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అలా పశువులను రోడ్డుపైకి వదిలేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోకి ప్రవేశించాలంటే యూటర్న్ లేక అంబులెన్సు, ఎమర్జెన్సీ లో వచ్చే రోగులు, గర్భిణీ మహిళలు తప్పుడు దారిలో వెళ్లడం చాలా ప్రమాదకరంగా ఉంది. రాత్రి సమయంలో అయితే పెద్ద పెద్ద వాహనాలు ఆసుపత్రి ప్రాంగణం పక్కన నిలవడం ఆ టైంలో తప్పుదారిలో వచ్చే ప్రయాణికులకు పక్కకి వెళ్లలేక ఎదురు వచ్చే వాహనాలకు ఎటు వెళ్ళాలో తెలియక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరిగి ప్రాణా నష్టం జరగకముందే అధికారులు హాస్పటల్లోనికి వెళ్లడానికి యూటర్న్ ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. రామవరం లో మిషన్ భగీరథ పనులు పూర్తి అయిన తర్వాత తీసిన గోతులను సరిగా పూడ్చకపోవడం వలన అవి గుంతలుగా మారి ప్రమాదాలకు దారితీస్తున్నాయని కాంట్రాక్టర్కు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మెల్లం పురుషోత్తం, రాజకుమార్, అయుబ్, మణి బాబు, రామకృష్ణ ,ఇమ్రాన్ పాల్గొన్నారు.

# టస్సర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం






జయశంకర్ భూపాలపల్లి జులై 28(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రం లోని టస్సర్ కాలనీలో సోమవారం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఉచిత వైద్య శిబిరంలో ఇరవై ఐదు మందిని పరీక్షించి వివిధ అనారోగ్య సమస్య లకు మందులు పంపిణి చేశారు మండల కేంద్రంలోని ఇంటి ఇంటికి తిరిగి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి సీసనల్ వ్యాదులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహనా కలిపించారు అదేక్రమంలో కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి అవగాహన కలిపించి టార్గెట్ కపుల్స్ ను కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కొరకు మోటివేషన్ చేశారు ఈ కార్యక్రమంలో పి. హెచ్.ఎన్. నీరజ, హెల్త్ అసిస్టెంట్ అడప రాజ రమణయ్య ఏ ఎన్ యం లు హేమలత, వెంకటమ్మ, ఆశ కార్యకర్తలు మాధవి, శైలజ, రుద్ర, పాల్గొన్నారు.

# 90 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

పెద్దపల్లి జిల్లా,జూలై 28 (వుదయం) ప్రతినిధి:పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. సోమవారం రోజున పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో ?90 లక్షల నిధులతో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించబడ్డాయి. ముత్తారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించి, గౌరెడ్డిపేట, ముత్తారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా న్యాయాన్ని నొక్కేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన?ఏడాదిన్నరలోనే రెండు లక్షల రుణమాఫీ, రూ. 500కు గ్యాస్ సిలిండర్, ఉచిత ఆర్టీసీ బస్సు, ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, వడ్ల కొనుగోలు, సన్న వడ్లకు బోనస్, ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వైద్య సాయం వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నదన్నారు.గ్రామాల్లో మౌలిక




సదుపాయాలపై దృష్టిసారించి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నానని, ప్రజలు ఈ త్యాగాన్ని గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎంపీడీఓ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నర్సింహా రెడ్డి, నుగిళ్ల మల్లన్న, సందనవేణి రాజేందర్, కలవేణి మహేందర్, ఏడల్లి శెంకర్, ముత్యాల నరేష్, ఆర్కుటీ సంతోష్, కదర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, కొమ్ము అభిలాష్, చిట్టావేన మోహన్, నల్లగొండ కుమార్, గుర్రం రమేష్, కోట శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పకృతి పరిరక్షణ దినోత్సవ అవగాహన కార్యక్రమం

శేర్లింగంపల్లి జూలై 28(వుదయం ప్రతినిధి): ఈరోజు ఉదయం కొండాపూర్ లో గల శారదా హైస్కూల్ నందు పకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందా నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య G. కిషోర్ కుమార్ గారు, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ (సెంటర్ ఫర్ ఎర్త్, స్పేస్ సైన్స్ అండ్ ఓసియన్) విచ్చేసి మాట్లాడుతూ "సకల జీవరాసుల మనుగడకు మూలాధారం పంచ భూతాలైన భూమి, గాలి, నీరు, నింగి మరియు నిప్పులను పకృతే ఈ విశ్వానికి అందించింది. పంచ భూతాల నిష్పత్తిలో సమతుల్యత లోపించిన మానవ జీవనం అస్తవ్యస్తమవడంతో పాటు విపత్తులకు గురి అవుతుంది. ప్రకృతి, వాతావరణ, పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు అవసరం. ఆధునీకరణ, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, శీఘ్రముగా విస్తరిస్తున్న కార్పొరేటీకరణ శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న పరిణామాలు, మానవుని స్వార్థ పరత్వం పకృతి విధ్వంసం దిశగా కొనసాగడం శోచనీయం"లి అని అన్నారు. " లిమానవుడు తన భౌతిక అవసరాల కోసం తరతరాల ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడు. ఈ విధమైన తన స్వార్థ పూరిత చర్యలు భవిష్యత్తు తరాలకు శాపంగా పరిణమించే ప్రమాదాన్ని గుర్తించక పోవడం బాధాకరం. 19వ శతాబ్దం నుండి మానవ తప్పిదాల వలన ప్రకృతి విధ్వంసానికి గురి అవుతుంది. ప్రకృతిలో మానవుడు తప్ప మిగతా జీవరాసులు ప్రకృతి చెప్పినట్లు ప్రవర్తిస్తున్నాయి. ప్రకృతికి భిన్నంగా నడిచి మానవుడు చేసే ప్రతికూల చర్యల వలన ఏ పాపం యెరుగని మూగ జీవాలు మూల్యం చెల్లించవలసి వస్తుంది. మానవుడు శాస్త్ర సాంకేతిక మరియు జీవావరణ రంగాలలో సాధించిన ప్రగతి వల్ల కలిగిన మార్పులు మాత్రము ప్రకృతి స్వచ్ఛతకు, ఉనికికి ముప్పుగా పరిణమించాయి. వ్యవసాయ రంగంలో విచ్చలవిడిగా వినియోగించిన రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందుల ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా



పరిణమిస్తున్నాయి. ఓజోన్ పొరలో ఏర్పడిన రంధ్రాలు రానురాను విస్తరిస్తున్నాయి. వీటికి తోడు పట్టణీకరణ, పారిశ్రామిక విప్లవం, జనాభా పెరుగుదల, రియల్ ఎస్టేట్ వ్యాపారము, అడవుల నరికివేత, సహజ వనరుల విధ్వంసం, ఇసుక మాఫియా, మితిమీరిన ప్లాస్టిక్ వాడకం ప్రకృతిని నాశనం చేస్తున్నాయి. అభివృద్ధి పేరిట భారీ ప్రాజెక్టులను, కాలుష్య కారక పరిశ్రమలను స్థాపిస్తూ పర్యావరణ, జీవావరణ, ప్రకృతి విధ్వంసానికి పాల్పడటం వలన అధికసంఖ్యలో వృక్షజాతులు, జంతుజాతులు అంతరించి పోతున్నాయి. మానవుడు ఉన్నన్ని రోజులు ప్రకృతి వనరులను పరిమితంగా ఉపయోగించుకొని తరువాతి భవిష్యత్తు తరానికి అందించాలి. ఇది వారసత్వ సంపద. భావి తరాల వారికి ఆర్థిక, ఆరోగ్య సమస్యలను కానుకగా ఇస్తున్నాము. విచక్షణా రహితంగా అటవీ సంపదను ధ్వంసం చేయడం వలన 33? ఉండవలసిన అడవులు నేడు 21? మించి లేవు. దీని వలన పకృతి విపత్తులు, అకాల వర్షాలు, వరదలు వచ్చి ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి. మానవుని చర్యల వలన గాలి కాలుష్యమవుతుంది. తద్వారా యేటా 70 లక్షల మంది మృత్యువు వాత పడుతున్నారని WHO నివేదికలు తెలియజేస్తున్నాయి. కలుషితమైన నీరు త్రాగి యేటా 2 లక్షల మంది చనిపోతున్నారు నీతి ఆయోగ్ గణాంకాలు తెలియజేస్తున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల విస్తరణ వలన 85? చిత్తడి నేలలను ప్రపంచం కోల్పోయింది. 75? భూ ఉపరితల మార్పునకు లోనైంది. 66? సముద్ర విస్తీర్ణం ప్రభావితమైందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. పంటల దిగుబడిలో కీలకపాత్ర పోషించే తేనెటీగలు, ఊర పిచ్చుకలు అంతరించి పోతున్నాయి. ప్రకృతి విధ్వంసం యిలాగే కొనసాగితే ప్రపంచంలోని ప్రతి నాలుగు జీవ జాతులలో ఒకటి అంతరించిపోయే ప్రమాదం ఉందని నివేదికలు తెలియజేస్తున్నాయి. మానవుడు తన మేధస్సు ద్వారా అనేక పరిశోధనలు చేసి ఎంతో ప్రగతి, పురోగతి సాధించాడు. సాధించిన ప్రగతి ప్రకృతి, పర్యావరణ వినాశకరంగా పరిణమించింది. దీనివలన ప్రకృతి వైపరీత్యాలు సంభవించి ఋతువులు గతి మారుతున్నాయి. ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుతున్నాయి. వరదలు, తుఫానులు, భూ కంపనాలు, అగ్ని పర్వతాలు, సునామీలు మానవజాతిని మిక్కిలి భయాందోళనలకు గురి చేస్తున్నాయి. కరోనా లాంటి ప్రాణాంతక వైరసులు సులువుగా విజృంభించి మానవజాతిని మృత్యు కుహరంలోకి నెట్టినప్పటికీ ప్రకృతి విధ్వంసాన్ని అదుపుచేయకపోవడం బాధాకరం. ఈ సృష్టిలోని సకల జీవరాసుల మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉంది కాబట్టి పరిరక్షణ అనేది మన అందరి సామాజిక బాధ్యత. పరిరక్షణ చర్యలలోని భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వాయు కాలుష్యాన్ని తగ్గించడం, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలి. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా సౌరశక్తి, పవన శక్తి, జలవిద్యుత్తును అధికంగా అందుబాటులోనికి తేవాలి. ప్రకృతి పరిరక్షణకు RRR (Reduce, Reuse and Recycling ) పద్ధతులు మన జీవితంలో భాగం కావాలి. ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు నిర్మించాలి. గోబర్ గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. విరివిగా మొక్కలు నాటి అటవీ విస్తీర్ణతను పెంచాలి. భూమి కోతకు గురికాకుండా చర్యలు చేపట్టాలి. భూ సారాన్ని రక్షించాలి. చిత్తడి నేలల రక్షణకై చర్యలు చేపట్టాలి. జల కాలుష్యాన్ని నివారించాలి. నీటిని పొదుపుగా వాడుకోవాలి. భూగర్భ జలాలను సంరక్షించుకోవడం వంటి చర్యలు చేపట్టి ప్రకృతిని సంరక్షించునే బాధ్యత పౌర సమాజంపై ఉంది అని అన్నారు."ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహం ప్రారంభం



బెల్లంపల్లి, జులై28 (వుదయం ప్రతినిధి)తాండూరు బస్టాండ్ వద్ద ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం శితిలవస్థకు చేరినందునషెడ్యూల్ కులముల ఉపసంచాలకులు దుర్గాప్రసాద్ ఆదేశాను సారం మండలంలోని అశోక్ నగర్ ఏరియాలో ఓల్డ్ విద్యా భారతి హై స్కూల్ అద్దె భవనంలోకి మార్చడం జరిగిందని ఏ ఎస్ డబ్ల్యూ ఓ రవీందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తాండూరుతో పాటు ఇతర మండల పరిసర ప్రాంత విద్యార్థులు ఈ వసతి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వసతి గృహంలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి మండల విద్యాశాఖ ఇతర అధికారులు, నాయకులు విద్యావంతులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు ప్రభుత్వం దుస్తులు పుస్తకాలు బ్యాగులు దుప్పట్లు కాస్మోటిక్ చార్జీలు సహా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు వసతి గృహ సంక్షేమ అధికారి రజినీకాంత్ పలువురు హెచ్ డబ్ల్యూ ఓ ఎస్ లు, భవన యజమాని సురభి ఆగమరావు, స్థానికులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్షద్ కు సన్మానం



జయశంకర్ భూపాలపల్లి జులై 28(వుదయం ప్రతినిధి) కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన ఇర్షాద్ కు కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు సన్మానించారు సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్షాద్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా లేతకారి రాజబాబు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు నేతృతంలో మంథని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానత్వ పదవులు దక్కుతున్నాయని అన్నారు దానిలో భాగంగానే మహాదేవపూర్ ఉమ్మడి మండలం నుండి కాటారం మార్కెట్ కమిటీ కార్యవర్గంలో ఐదుగురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు డైరెక్టర్ లుగా అవకాశం కల్పించిన మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీను బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# వేతనాలు అందించాలని కార్మికుల ధర్నా

## కలెక్టరేట్ ఏవో కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి




నారాయణపేట టౌన్ జూలై 28(వుదయం ప్రతినిధి) మధ్యాహ్న భోజన కార్మికులకు గత 4 నెలల నుండి పెండింగ్ వేతనాలు, 8 నెలలు బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ సిఐటియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గత 4 నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు 8 నెలలుగా బిల్లులు ఇవ్వటంలేదని అలాంటప్పుడు కార్మికులు ఎలా బ్రతకాలి,ఏ విధంగా పిల్లలకు భోజనాలు పెట్టాలి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు ఈ కుబేరా నుండి కాకుండా గతంలో లాగానే గ్రీన్ ఛానల్ నుండి బిల్లులు చేయాలని లేనియెడల మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
అదేవిధంగా కొత్త మెనుకు అదనంగా బడ్జెట్ రిలీజ్ చేయాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం పదివేల కనీస వేతనాలు పెంచి అమలు చేయాలని, మధ్యాహ్న భోజన కార్మిక పథకాన్ని ప్రైవేటీకరణ చేయడాన్ని ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి స్కూల్ కి అవసరమైన గ్యాస్ ను ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఎఓ జయసుధకి అందచేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయంతి, నాయకులు బాలమణి,వెంకటమ్మ, యాదమ్మ, అనిత, వెంకటేష్, మణెమ్మ, ఇందిరమ్మ, విజయలక్ష్మి,భారతమ్మ లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు అందజేత

నిర్మల్, జూలై 28(వుదయం ప్రతినిధి):సారంగాపూర్ మండలం జెవులి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు వర్షంలో తడవకుండా పని చేసేందుకు స్వర్ణ గ్రామంలో గల రాజరాజేశ్వర హార్డ్ వేర్ యజమాని ఉట్ల రాజు, సతీష్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. గ్రామం శశ్య శ్యామలంగా, పారిశుద్ధంగా ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు గంగయ్య, మహేందర్, గ్రామ సెక్రెటరీ, మహేష్, హరీష్, శ్రీకాంత్ ఉన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




జన్నారం, జూలై 28(వుదయం విలేకరి) పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ అన్నారు.సోమవారం రోజున ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా తపాలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెపటైటిస్ వ్యాధి పై అయన అవగాహన కల్పించారు.హెపటైటిస్ వ్యాధి అపరిశుభ్రమైన ఆహారము,కలుషితమైన నీరు తీసుకోవడం,రక్త మార్పిడి, అపరిశుభ్రత సిరంజీలు ,పచ్చబొట్లు వల్ల ఒకరి నుండి ఒకరికి హెపటైటిస్ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశముందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మురళీధర్, ఉపాధ్యాయులు దుంపల తిరుపతి, తుంగూరి గోపాల్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ మాజీ మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి జులై 28 (వుదయం ప్రతినిధి):మండలం బురాహన్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి చిత్రపటానికి మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఆర్థిక సహాయం అందించారు.
ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, గొల్లపల్లి రమేష్, చందు రాము, తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపేటలో యోగాసన పోటీలు



నారాయణపేట టౌన్ జూలై 28(వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
2 ఆగస్టు ఆదివారం ఉదయం 9 .00 గంటలకు సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్ నారాయణపేట లో యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎం. అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ యోగా పోటీలు సబ్ జూనియర్,జూనియర్, సీనియర్,సీనియర్ ఏ, బి ,సి గ్రూపులలో బాలురు బాలికలకు వేరువేరుగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ట్రెడిషనల్,ఆర్టిస్టిక్ యోగా,సింగల్ పేర్,రిథమిక్ యోగా జంటలలో యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తిగల యోగా క్రీడాకారులు ఆధార్ కార్డు,బోనఫైడ్ లతో హాజరు కావాలన్నారు.సబ్ జూనియర్స్ వయస్సు 10-14, జూనియర్ 14-18, సీనియర్ 18-28,సీనియర్ ఏ28-35, సీనియర్ బి 35-45, సీనియర్ సి45-55,విభాగాల్లో పైన పేర్కొన్న వయసుగల స్త్రీ, పురుషులకు వేర్వేరుగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
1-1-2025 నాటికి సరిపడ వయసు ఆధారంగా నిర్ణయించబడునని మిగతా వివరాలకు 9963345401, 9440291672 గల ఫోన్ నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి

**జాతీయ కోఆర్డినేటర్ కిరణ్**






నారాయణపేట జూలై 28(వుదయం ప్రతినిధి): గ్రామాల అభివృద్ధి చెందినవుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని భావించి పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేసి ముదు అంచెల విధానాన్ని ప్రవేశ పెట్టిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాన్ని అందరం ముందుకు తీసుకెళ్లాలని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కో. ఆర్డినేటర్ కిరణ్ మూగభసవా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. టిపిసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచన మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో (సివిఆర్ భవన్)డిసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కో. ఆర్డినేటర్ కిరణ్ మూగబసవ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలకు స్వయం పరిపాలన కల్పించి గ్రామాలను అభివృద్ధి చెందే విధంగా నాటి ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన కృషి వల్లనే నేడు గ్రామాలు అభివృద్ధి బాటలో ఉన్నాయన్నారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ను అనుసరించే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం యస్సి వర్గీకరణ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికయ్యే ప్రజాప్రతినిధులు గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ నుండి పోటీ చేసే ప్రతి ఒక్కరికి రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమం పై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి మండలం నుండి ఇద్దరిని ఎంపిక చేసి త్వరలో సర్వోదయ సంకల్ప శిభిరం నిర్వహించి శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, అర్జీపిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా కో. ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా కో. ఆర్డినేటర్ మహేష్, వివిధ మండలాల అధ్యక్షులు సుధాకర్, వీరన్న, బాల్ రెడ్డి, ఆనంద్ గౌడ్, రాజప్ప గౌడ్, గొల్ల కృష్ణయ్య, జిల్లా ఫిషరీస్ చైర్మన్ కాంత్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ ఈదప్ప, బోయ. శరణప్ప, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, మల్లేష్, యూసుఫ్ తాజ్, పల్ల అనిల్, కుర్వ. మనోజ్, వెంకు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి...

**ప్రజావాణి ఫిర్యాదులు :93..**
**అదనపు కలెక్టర్ బిఎస్ లత**






జగిత్యాల జూలై 28 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను ఆర్డీఓ లతో కలిసి అదనపు కలెక్టర్ బిఎస్ లత స్వీకరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 93 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్ జివాకర్ రెడ్డి డిఆర్డిఓ రఘు వరన్ డిపిఓ మధన్ మోహన్ వివిధ జిల్లా అధికారులు తహసీల్దర్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాలు విజ్ఞానం విద్యా సంస్కృతిక అభివృద్ధి కి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి



జయశంకర్ భూపాలపల్లి జులై 28(వుదయం ప్రతినిధి) గ్రంథాలయాలు విజ్ఞానం విద్యా సంస్కృతిక అభివృద్ధి కి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అని గ్రంథాలయ జిల్లా చైర్మన్ కోట రాజబాబు అన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ ఫుడ్ పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు పాఠశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించింది ఈ సందర్భంగా చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానం విద్యా సంస్కృతిక అభివృద్ధి కి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయ ని విద్యార్థులు పరిశోధకులు సాధారణ ప్రజలు అందరికీ జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా ఉపయోగపడతాయని అన్నారు. చిన్నతనం పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకొని అత్యుత్తమ లక్షణాలు అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహాదేవపూర్ ప్రాంతానికి చెందిన విద్యావంతుడైన కోట రాజబాబుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి వరించడం ఈ ప్రాంత ప్రజలు హర్షించదగ్గ విషయమని అన్నారు గతంలో యువజన కాంగ్రెస్ నాయకుడిగా రెండు సార్లు మహాదేవపూర్ సర్పంచ్ గా కాలేశ్వర దేవస్థానం చైర్మన్ గా మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవులు కొనసాగించడంతోపాటు ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమకం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యం తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్ పాఠశాల డైరెక్టర్ ఆకుతోట రాజ్కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమం.



మధిర జూలై 28 (వుదయం ప్రతినిధి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి నందు సోమవారం మధిర పోలీస్ శాఖ సౌజన్యంతో సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బి అశోక్, ఆర్ ప్రకాష్ రావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని, సమాజంలో రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ మోసాలపై విద్యార్థులంతా అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులను ప్రజానీకాన్ని కూడా చైతన్యం చేయాల్సి ఉంటుందని, మంచి పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు వ్యసనాలకు బానిస కావద్దని, బాధ్యతాయుతమైన ప్రవర్తనతో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సమాజంలోజరుగుతున్న సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండి, అవసరమైన సందర్భంలో పోలీసు వారి సహకారాన్ని తీసుకోవాల్సిందిగా విద్యార్థులకు తెలియజేస్తూ ప్రస్తుతం జరుగుతున్న అనేక సైబర్ మోసాలను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐపిసి చైర్మన్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంటువ్యాధుల నియంత్రణ పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి





జయశంకర్ భూపాలపల్లి జులై 28(వుదయం ప్రతినిధి) జిల్లాలో అంటువ్యాధుల నియంత్రణ, వ్యవసాయానికి అవసరమైన ఎరువుల అందుబాటుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజారోగ్య పరిరక్షణ లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలాగే రైతుల అవసరాలకు ఎరువుల అందుబాటు దృష్ట్యా జిల్లా కలెక్టర్ సూచనలతో సోమవారం అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాల్యా నాయక్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. గోదాముల్లో ఉన్న ఎరువులు, విత్తన నిల్వలు, స్టాక్ బోర్డుల ఏర్పాటు, ధరల పట్టికలను పరిశీలించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, అన్ని రకాల ఎరువులు అవసరమైన స్థాయిలో రైతులకు అందుబాటులో ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన అవసరం లేకుండా నేరుగా ఎరువులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గణపురం సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి రేగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఎరువులు సమస్య వస్తే రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ నంబర్ 8977741771 కు కానీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 7893098307 కంట్రోల్ నంబర్ కు కాల్ చేయాలని రైతులకు సూచించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన సూచనలు చేశారు. ప్రజారోగ్యం మరియు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు సరఫరాకు ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తోందని ఏదేని అక్రమాలకు పాల్పడినా, ఎరువుల కొరత సృష్టించినా, నకిలీ విత్తనాలు విక్రయాలు జరిగినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆధార్ నమోదు చేయాలని, రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేయాలని రైతులు ఎక్కువ సమయం వేచియుండకుండా రద్దీ నియంత్రణ చర్యలు పాటించాలని తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ

**ఎమ్మెల్యే గడ్డం వినోద్**

బెల్లంపల్లి, జులై29 (వుదయం ప్రతినిధి) అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం కిష్టంపేట రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆర్డీవో హరికృష్ణతో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ళలో రేషన్ కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. నిరుపేదలకు ప్రజలకు రేషన్ కార్డు ఎంతో ముఖ్యమని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆర్డీవో హరికృష్ణ మాట్లాడుతూ.. ప్రతి లబ్ధిదారుడు రేషన్ కార్డును భద్రపరచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకానికి ఇది ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోస్నా, ఎంపిడివో



శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, నాయకులు సల్వాజి మహేందర్ రావు, గట్టు మురళీధర్ రావు, సూరం రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సాలిగామ బాణయ్య, మాజీ ఎంపిపి సిరంగి శంకర్, తాళ్లపల్లి శంకర్ గౌడ్, ఆర్ఐ లు పద్మజా, ఎజాజోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నువ్వో బచ్చావి నీ పద్ధతి మార్చుకో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జులై 28(వుదయం ప్రతినిధి) కేటీఆర్ నువ్వో బచ్చావి నీ పద్ధతి మార్చుకో కనీస రాజకీయ అవగాహన లేని వ్యక్తివి నువ్వు మా(సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వాన్ని దున్నపోతు ప్రభుత్వమంటావా అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉండి వందలాది మంది ఆత్మహత్యలకు కారణమైంది మీ బీఆర్ఎస్ హయంలో కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల మీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మీరు కాదా అని అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాల భూములను అప్పనంగా కొల్లగొట్టి లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రి చేస్తానని మాటిచ్చి చేయలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం లాంటి ఎన్నో అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు భారతదేశంలో అబద్ధాలు పుట్టిందే కేసీఆర్, కేటీఆర్ ఇంట్లోనని అన్నారు. తనకు వ్యాపారాలే లేవని మాజీ ఎమ్మెల్యే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో ఉన్న నీ వ్యాపారాల చిట్టా మొత్తం తీసి, పూర్తి వివరాలతో మీడియా ముందుకు త్వరలోనే వస్తానని ఎమ్మెల్యే అన్నారు. మీ పార్టీ(బీఆర్ఎస్) నేతలను, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ నాయకులు వేధిస్తున్నామని అంటున్నారు. మీ ప్రభుత్వ పాలనలో మా నాయకులు కోటగిరి సతీష్ గౌడ్, బండ శ్రీకాంత్, కురిమిళ్ల శ్రీనివాస్ లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించింది మీరు కాదా అని ఎమ్మెల్యే అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో వడ్డేపల్లి(హన్మకొండ) జీఎంఆర్ కట్టడాలకు ఇసుకను అక్రమంగా మొరంచపల్లి బ్రిడ్జి వద్ద డంప్ చేసి హన్మకొండ, హైదరాబాద్, భూపాలపల్లి కి లారీలల్లో తరలించింది మీరు కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి పదేళ్లు మీరు ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, నేను ఎమ్మెల్యే గా ఉన్న 18 నెలల్లోనే ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తున్నందుకు అసూయ, ఈర్ష్య, కండ్లమంటతో తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాల పైన నా ఫోటోలు పెడితే, స్మశానవాటికల్లో సమాధుల పైన ఫోటోలు పెట్టుకున్నట్లు అని మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన తీరు సరైనది కాదన్నారు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు నాలుగైదు వందల కోట్ల అభివృద్ధి పనులు చేశానని, అవన్నీ పనులు త్వరలోనే పూర్తవుతాయని, ఆ పనులు పూర్తి కాకపోతే వచ్చే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేయనని ఎమ్మెల్యే అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు తప్పుడు మాటలు మానుకుంటే బాగుంటుంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పి, గుండు సున్నా వేసి విశ్రాంతినిచ్చారు. ఇప్పుడు త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని, ఆ ఎన్నికల్లో కూడా ప్రజలు మీకు పెద్ద గుండు సున్నా వేస్తారని ఎమ్మెల్యే అన్నారు.

# కరీంనగర్ లొ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ 71 వాహనాలు స్వాధీనం ..అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం





కరీంనగర్ 28 (వుదయం ప్రతినిధి): కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిసాన్ నగర్‌లో ఈరోజు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 71 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 64 బైకులు, 5 ఆటోలు, ఒక ట్రాలీ ఆటో, ఒక కారు ఉన్నాయి. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు. మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ ఆపరేషన్ ద్వారా కిసాన్ నగర్‌లో శాంతి భద్రతలను పటిష్టం చేయడమే కాకుండా, ప్రజలలో నేరాల పట్ల అవగాహన కల్పించినట్లు పోలీసులు తెలిపారు.

# నూతన పీర్ల మసీద్ ఈద్గా ఏర్పాటుకు భూమి పూజా...



కుత్బుల్లాపూర్, జులై 28,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలో మైనారిటీ సోదరులకు నూతన పీర్ల మస్జీద్, ఈద్గా ఏర్పాటుకు దాత మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని భూమి పూజ చేసారు. అనంతరం మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, కాసాని వీరేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, మండల్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ కలీల్ ఖాన్, మైనారిటీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ షకీల్, సయ్యద్ ఫారూఖ్, సయ్యద్ షకీల్, సయ్యద్ సలీమ్, సయ్యద్ అక్బర్, మొహమ్మద్, ఖాజా, మొహమ్మద్ చాంద్ పాషా, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు కాయం అదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం.

**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోరండ్ల వేణు.**



పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం రోజున పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 03వ వార్డులో అడ్డగట్ల కిరణ్ మై-దాస్ గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడో వార్డు వార్డ్ ఆఫీసర్ మాధవి మేడం గార్లతో పాటుగా,పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోరండ్ల వేణు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పరకాల పట్టణ ఓబీసీ చైర్మన్ ఆలేటి రాజు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్,రాజేందర్ పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలిగా బందీగి సురేఖ



నారాయణపేట టౌన్ జూలై 28(వుదయం ప్రతినిధి) విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షురాలిగా బందిగి సురేఖ రాంబాబు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మధ్యనే విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు ఆకస్మిక మరణం చెందిన విషయం తెలిసినదే. ఈయన మరణం తర్వాత డాక్టర్ రాంబాబు సతీమణి సురేఖ విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. డాక్టర్ రాంబాబు సైతం సుమారు నాలుగు నెలల పాటు చురుకుగా విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలను నిర్వహించి జిల్లాలో మంచి పేరును తెచ్చుకున్నారు.

ఈ మేరకు ఆయన స్థానంలో డాక్టర్ రాంబాబు సతీమణి సురేఖ రాంబాబును జిల్లా అధ్యక్షురాలిగా ప్రకటిస్తూ యాదగిరిగుట్టలో జరిగిన రాష్ట్ర ప్రాంత విశ్వహిందూ పరిషత్ సమావేశంలో పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. తన భర్త ఆశయ సాధన కోసం కృషి చేస్తానని నారాయణపేట జిల్లాలో విశ్వహిందూ పరిషత్ ఉన్నతికి హిందూ ధర్మరక్షణ కోసం పాటుపడతానని ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు తెలిపారు.

# గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి బీజేపీ



మధిర జూలై 28 (వుదయం ప్రతినిధి) మధిర మండలం పరిధిలోని అనేక గ్రామాల్లో పారిశుధ్యంకుంటుబడిపోవటం, మురుగు కాలవలు శుభ్రంచేయకపోవడం, కొన్ని గ్రామాల్లో వీధి దీపాలు కూడావెలగకపోవటం,ఫాగింగ్ చేయకపోవడం వల్ల వర్షాలతో దోమలు ఉధృతి పెరిగి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల్లో వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కుక్కలు, కోతులు నివారించడానికి చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మధిర మండలం ఆధ్వర్యంలో మధిర మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మధిర మండల అధ్యక్షుడు గడ్డం శ్రీహరి చౌదరి,టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్, నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, చిలువేరు సాంబ,కుంచం కృష్ణారావు, గుండా శేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 లోపు భూభారతి దరఖాస్తుల పరిష్కారం

చొప్పదండి, జూలై 28(వుదయం ప్రతినిధి): చొప్పదండి మండలంలో భూభారతి దరఖాస్తులు మొత్తం 3322 రాగా 1800 దరఖాస్తులకు నోటీసులు అప్లోడ్ చేసినట్లు చొప్పదండి మండల తహశీల్దార్ పి. నవీన్ కుమార్ తెలిపారు. మిగతావి కూడా ఆగస్టు ఫస్ట్ లోపు అప్లోడ్ చేస్తామన్నారు. ఆగస్టు 15 లోపు దరఖాస్తులన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. సాదా బైనామాలు, ప్రభుత్వ భూములపై 1760 దరఖాస్తులు రాగా మిగతావన్నీ పట్టా భూములపై వచ్చాయని పేర్కొన్నారు.

## ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



రంగారెడ్డి జిల్లా జూలై 28(వుదయం ప్రతినిధి): సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (76) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 32, ఇతర శాఖలకు 44, మొత్తం 76 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,పిఆర్ టియు చొరవతోనే ఉపాధ్యాయ పదన్నోతులు.





మధిర, జూలై 28 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ,స్కూల్ అసిస్టెంట్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని గత కొంతకాలంగా పిఆర్ టియు ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి, పిఆర్ టియు రాష్ట్ర నాయకత్వం చేసిన ప్రాతినిధ్యాల మేరకు త్వరలోనే ఉపాధ్యాయ పదోన్నతుల షెడ్యూలు విడుదల కానుందని పిఆర్ టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. మధిర హరిజనవాడ హైస్కూల్లో జరుగుతున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల టిసి క్లాసులకు హాజరై ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు.రాబోయే ఉపాధ్యాయ పదోన్నతుల షెడ్యూల్లోనే ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం పోస్టులను కూడా పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేయటం జరిగిందని త్వరలోనే ఎస్ జిటి ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ ఎం పదోన్నతులు కూడా లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# వన మహొత్సవంలో భాగంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన వాహనాల ప్రారంభము.

పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి): పరకాల పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘం డైడ్ (గ్రాంట్స్) ద్వారా రూపాయలు 47.74 లక్షల వ్యయంతో జెసిబి వాహనం ను, మరియు 87.55 లక్షల వ్యయంతో ఆరు స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేయడం జరిగింది. ఇంటి నూతన వాహనాలను పురపాలక సంఘ కార్యాలయం నందు నేడు ఉదయం 9 గంటలకు స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుంది. అలాగే వనం మహొత్సవ కార్యక్రమంను పురస్కరించుకొని కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంను ఏర్పాటు చేయడమైనది. అనంతరం వందరోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మహిళా సంఘాలచే మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే బెస్ట్ ఫుడ్ ఫెస్టివల్ స్టోర్స్ ఏర్పాటును పరిశీలించి న అనంతరము మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన వాటి అమ్మకాలకు సంబంధించిన స్టోర్స్ పరిశీలన కార్యక్రమం అనంతరం పారిశుద్ధ్య కార్మికులకి సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్ పలువురు అధికారులు పాల్గొనడం జరుగుతుంది.

కావున పరకాల ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ తెలుపడం జరిగింది.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల జూలై 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పొట్ట గంగారెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన బత్తిని పెద్ద రమేష్ ఇటీవల గల్ఫ్ దేశంలో మృతి చెందడంతో సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కిసాన్ కాంగ్రెస్ సెల్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు శశింధర్ రెడ్డి మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి గుగ్గిల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పది సంవత్సరాలు సీఎంగా రేవంత్ రెడ్డి: ఎమ్మెల్యే

భువనగిరి,జూలై 28(వుదయం (ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లిలోని పలు గ్రామాల్లో హెచ్ఎండిఏ నిధులు రెండు కోట్ల 61 లక్షల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.

ఆయన మాట్లాడుతూ. దంతూరు, కనుముకుల, అంతమ్మ గూడెం, దోతి గూడెం గ్రామాలలో హెచ్ఎండిఏ నిధులు రెండు కోట్ల 61 లక్షల రూపాయలతో సీ సీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశామన్నారు.

## ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ

గజ్వేల్, జూలై 28(వుదయం (ప్రతినిధి): సిద్దిపేట జిల్లా కొండపాక గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీ రామదాసు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యాదాన కార్యక్రమం భాగంగా ?3670 విలువగల నోటుబుక్స్‌ను దొడ్డం శిరీష, బీవీ హరీష్ (అల్వాల్) సహకారంతో సోమవారం ఉదయం 11:30కు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయబడింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత..



మెట్ పల్లి జూలై 28 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణానికి చెందిన ఉమతుల్ రషీదా కు మంజూరైన 1 లక్ష 60 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి ఆయన నివాసంలో సోమవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నదీమ్ పాల్గొన్నారు

## పాఠశాలకు 20 డెస్క్ బెంచ్ ల వితరణ

బాల్కొండ,జూలై 28(వుదయం ప్రతినిధి):కమ్మర్ పల్లి మండలం హాస కొత్తూరు ఉన్నత పాఠశాలకు బాల్కొండ మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సేవ కార్యక్రమాలు చేసే ఏనుగు దయానంద రెడ్డి సోమవారం 20 డెస్క్ బెంచ్ లను అందజేసినట్లు హెచ్ఎం కృష్ణకుమార్ తెలిపారు. గతంలో క్రీడాకారులకు యూనిఫాంలు, క్రీడా సామాగ్రి అందజేశారని అన్నారు. సైన్స్ ల్యాబ్ మెటీరియల్ కూడా అందజేస్తారని తెలిపారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

# సకల జనుల సమ్మె తప్పదు:రైతు నేత రాజేందర్ హపావత్



జన్నారం, జూలై 28(వుదయం విలేకరి) కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో అటవీ ఆంక్షలు ఎత్తివేయకపోతే సకలజనుల సమ్మె తప్పదని సదర్ మట్ కాలువ సాధన సమితి అధ్యక్షులు హపావత్ రాజేందర్ అన్నారు.భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జన్నారంలో దీక్ష చేస్తున్న వారికి సోమవారం ఆయన మద్దతు తెలిపారు.టైగర్ జోన్ ఆంక్షలు కడం, ఖానాపూర్, జన్నారం,పెంబి, ఉట్నూర్, దస్తురాబాద్ మండలాల ప్రజలకు పెద్ద సమస్యగా మారాయన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పుల లచ్చన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు - ఇందిరమ్మ ఇళ్లు : పట్నం మహేందర్ రెడ్డి



రంగారెడ్డి జూలై 28(వుదయం (ప్రతినిధి): శంకర్పల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పర్యటన. మండలానికి చెందిన 157మందికిమణి గార్డెన్ లో కొత్త రేషన్ కార్డులను,26 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో చంద్రకళతో కలిసి పంపిణీ చేసిన మహేందర్ రెడ్డి.పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులను అందిస్తున్నారని మహేందర్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కొత్తగా ప్రస్తుతం 6770 మందికి కొత్త రేషన్ కార్డులు అందిస్తుండగా, మొత్తంగా 16,582 మంది కొత్త కార్డులు అప్రూవల్ అయ్యాయి. అలాగే 78,000 మంది పేర్లు కార్డులలో అదనంగా తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో 1562 మందికి కొత్త రేషన్ కార్డులు అప్రూవల్ అవ్వగా, ప్రస్తుతం 600 కార్డులు ఇస్తుండగా, అదనంగా 8,000 మంది అర్హుల పేర్లను రేషన్ కార్డులలో చేరుస్తున్నాం : మహేందర్ రెడ్డి రేషన్ కార్డులు ఉన్న ప్రతి అర్హత గల అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం : మహేందర్ రెడ్డిరాష్ట్రంలో మహిళలకు వంట గ్యాస్ పంపిణీ, ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రైతులకు రైతు భరోసా, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాలు కల్పించిన ఘనత ప్రభుత్వానికి దక్కింది : మహేందర్ రెడ్డి రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం మహిళలకు, నిరుపేదలకు అనేక పథకాలను ప్రవేశపెట్టింది : కాలే యాదయ్యచేవెళ్ల నియోజకవర్గంలో 7వేల ఇందిరమ్మ ఇళ్లు మహిళను మంజూరు చేయడం జరిగింది : కానీ యాదయ్యఇల్లు మంజూరైన వారు 45 రోజుల్లో నిర్మాణాలను ప్రారంభించకుంటే ఇతరులకు కేటాయిస్తాం, అవసరమైనన్ని ఇందిరమ్మ వీళ్లను అందిస్తాం : కాలే యాదయ్య

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగడం ఖాయం..

**హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి.**



పరకాల జులై 28 (వుదయం ప్రతినిధి ): భారతీయ జనతా పార్టీ హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడా మండలం లోని మారుతీ గర్డెన్స్ లో అధ్యక్షులు ఎరుకల దివాకర్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల విషయమై ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి కాళీ ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తాం, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదే, వారి కష్టం ఎప్పుడూ మర్చిపోము. భారత ప్రధాని మోడీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని ,రైతులకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో మతం పేరుమీద ఓట్లు అడిగిన పార్టీ కాంగ్రెసని అన్నారు. రేవంత్ రెడ్డి గారి కేబినెట్‌లో ఎంత మంది బీసీలు ఉన్నారు? కుల గణన ప్రకారం కనీసం 8 మంత్రిత్వ పదవులు కూడా ఇంకా లేదని, మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని బీఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఆ రాజ్యాంగాన్ని మేము గౌరవిస్తాం. రాష్ట్రంలో వేలాది గ్రామాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వమే. గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జయంత్ లాల్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీర్ , స్థానిక సంస్థల నడికుడ మండల ఎన్నికల ప్రబారి మార్త బిక్షపతి , జిల్లా కౌన్సిల్ మెంబర్ గోగుల రాజిరెడ్డి , జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సింగవేనా రవీందర్ యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శిలు తిప్పారాపు సుధీర్ దండు సురేష్, మండల పదధికారులు, జిల్లా పదాధికారులు , బూత్ అధ్యక్షులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాపన్నపేట మండల ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

మెదక్, జూలై 28(వుదయం (ప్రతినిధి): పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి దినాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కమిటీ ఎన్నికలు జరిపి అధ్యక్షుడిగా పార్వయ్య, కార్యదర్శిగా అరుణ్, ట్రెజరర్‌గా విక్రమ్, ఉపాధ్యక్షుడిగా సంతోష్, సహా కార్యదర్శిగా గణేష్ లను ఎంపిక చేశారు.


## మెదక్ జిల్లాలో రెచ్చిపోయిన దొంగలు

దుబ్బాక, జూలై 28(వుదయం (ప్రతినిధి): మెదక్ జిల్లా కుల్చారం మండలంలో దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామానికి చెందిన పురోహితుడు శ్రీనివాస్ శర్మ హైదరాబాద్‌లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిపై సోలార్ పవన్ కట్ చేసి లోపలికి ప్రవేశించి బీరువా నుంచి రూ.50 వేల నగదు అపహరించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ గౌస్ పాషా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## 30న ద్విచక్ర వాహనాల వేలం

లక్షెట్టిపేట, జులై 18 (వుదయం ప్రతినిధి): పట్టణ పరిధిలోని స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లో వివిధ కేసులలో జప్తు చేయబడిన 15 ద్విచక్ర వాహనాలకు ఈ నెల 30న ఉదయం 11 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి సమక్షంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ సమ్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈ వేలంలో పాల్గొనాలని,

వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలకు స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.

# బిజినెస్






## రూ.10 లక్షలలోపే 7 సీటర్స్ కార్లు..

**పవర్ ఫుల్ ఇంజన్..!**


భారతదేశంలోని పెద్ద కుటుంబాలకు ఏడు సీట్ల కార్లు బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ కార్లు సరసమైన ధరకు మంచి స్థలం, సౌలభ్యాన్ని అందిస్తాయి. మారుతి, రెనాల్ట్, మహీంద్రా, సిట్రోయెన్, టయోటా, కియా వంటి బ్రాండ్ల నుండి అనేక కార్లు అందుబాటులో ఉన్నాయి.

రెనాల్ట్ ట్రైబర్, రూ. 6.3 లక్షలు – 9.17 లక్షలు: ఈ చిన్న MPV చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది 72 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేసే 1-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. మధ్య సీట్లు 60:40 నిష్పత్తిలో విభజించింది కంపెనీ. ముందుకు, వెనుకకు కదిలించుకోవచ్చు. అలాగే వంగినట్లుగా కూడా సెట్ చేసుకోవచ్చు. చివరి సీటును సులభంగా యాక్సెస్ చేయవచ్చు. సామాను కోసం స్థలం చేయడానికి సీట్లను తీసివేయవచ్చు. కియా కేరెన్స్, రూ.11.41 లక్షలతో ప్రారంభం: ఇది 115 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేసే 1.5-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది స్టైలిష్, సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది పెద్ద కుటుంబాలకు మంచిది. ఇవి పెద్ద కుటుంబాల అవసరాలను తీరుస్తాయి.మారుతీ ఎర్టిగా, రూ. 9.12 లక్షలు – 13.41 లక్షలు: ఈ కారులో 1.5-లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది 103 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని డోర్స్ వెడల్పుగా ఉంటాయి. దీని వలన లోపలికి, బయటికి వెళ్లడం సులభం అవుతుంది.

ముందు సీట్లు సౌకర్యవంతంగా ఉంటాయి. మధ్య సీట్లను వెనుకకు జారవచ్చు. మధ్యలో ఉన్న పెద్ద కిటికీ ఉంటుంది. చివరి సీటులో ఇద్దరు వ్యక్తులు సౌకర్యవంతంగా కూర్చోవచ్చు. ఇక్కడ AC వెంట్లు, t-C ఛార్జింగ్ పోర్ట్‌లు కూడా ఉన్నాయి. మహీంద్రా బొలెరో, రూ. 9.81 లక్షలు – 10.93 లక్షలు: 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ కలిగిన ఈ కారు 76 హార్స్‌పవర్‌ను అందిస్తుంది. ఇది పాత డిజైన్‌తో కూడుకున్నది. తక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది. ఎత్తు ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కడం, దిగడం కష్టం. ముందు, మధ్య సీట్లు అంత సౌకర్యవంతంగా ఉండవు. చివరి సీట్లు పిల్లలకు మంచివి. దీని ధర సుమారు 10 లక్షలు. మహీంద్రా బొలెరో నియో, రూ. 9.97 లక్షలు – 12.18 లక్షలు: ఇది బొలెరో కంటే మెరుగ్గా ఉంది. ఇందులో 1.5-లీటర్ డీజిల్ ఇంజిన్ ఉంది. ఇది 100 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇంటీరియర్ బాగుంది. ముందు సీట్లు కుర్చీలాగా ఉంటాయి. మధ్య సీట్లు ముగ్గురు వ్యక్తులకు వసతి కల్పిస్తాయి. కానీ చివరి సీట్లు చిన్నవిగా ఉంటాయి.

## భారత్ నుంచి పెట్రోల్ కొని చాలా తక్కువ ధరకే అమ్మేస్తున్నారు?

భారతదేశంలో పెట్రోల్ సగటు ధర లీటరుకు రూ.101 ఉండగా, భూటాన్‌లో అదే పెట్రోల్ లీటరుకు రూ.58.8 గా ఉంది. భూటాన్ మన దేశం నుండి ఎక్కువ పెట్రోల్‌ను కొనుగోలు చేస్తుంది. కానీ అక్కడ తక్కువ రేట్లు ఉండడం గమనార్హం. మన దేశంలో పెట్రోల్ రేట్లు ఎప్పుడూ చర్చనీయాంశమే. అంతర్జాతీయంగా ధరలు తగ్గినా మన దగ్గర మాత్రం తగ్గవు. దీనికి కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పెట్రోల్ రేట్లు లీటరుకు రూ.94.72 నుండి రూ.107.50 వరకు ఉంటుంది. ఇదే సమయంలో పొరుగు దేశమైన భూటాన్‌లో పెట్రోల్ లీటరుకు రూ.58 నుండి రూ.67 రూపాయలకే లభిస్తుంది. పైగా మన దేశం నుంచి భూటాన్ పెట్రోల్ కొనుగోలు చేస్తుంది. మన దగ్గరి నుండి పెట్రోల్ కొనుగోలు చేసే దేశం ఇంత చౌకగా ఎలా అమ్ముతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. దేశంలో పెట్రోల్ ధర అంతగా పెరిగడానికి పన్నులే కారణం. ఒక వ్యక్తి లీటర్ పెట్రోల్ కొట్టిస్తే.. దానిలో ఎక్కువ భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాలకే వెళ్తాయి. కేంద్ర ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర వ్యాట్, డీలర్ కమిషన్ వంటివి ఉంటాయి. అందుకే మనదేశంలో పెట్రోల్ రేట్లు ఎక్కువగా ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర తగ్గినప్పటికీ, దేశ ప్రజలకు దాని ప్రత్యక్ష ప్రయోజనం లభించకపోవడానికి ఇదే కారణం. ప్రభుత్వ పన్ను విధానం చాలా భారీగా ఉండటం వల్ల పెట్రోల్ ధర దాని మూల ధర కంటే చాలా రెట్లు పెరుగుతుంది. భూటాన్ ప్రభుత్వం భారతదేశం నుండి పెట్రోల్‌ను కొనుగోలు చేస్తుంది. కానీ



తక్కువ పన్ను లేదా సబ్సిడీ ద్వారా పౌరులకు చౌక ధరకు అందుబాటులో ఉంచుతుంది. అంటే అక్కడి ప్రభుత్వం పౌరులపై పన్ను భారాన్ని మోపదు. అందుకే భూటాన్‌లో అదే పెట్రోల్‌ను లీటరుకు రూ.58 నుండి రూ.67 వరకు విక్రయిస్తున్నారు. భూటాన్ మొత్తం 8 లక్షల జనాభా కలిగిన చిన్న దేశం మరియు అక్కడ పెట్రోల్ వినియోగం చాలా పరిమితం. అటువంటి పరిస్థితిలో, పంపిణీ ఖర్చు కూడా తక్కువగా ఉంటుంది. సబ్సిడీని నిర్వహించడం సులభం. దీనితో పాటు, భూటాన్ పెట్రోల్‌పై ఎటువంటి భారీ ఎక్సైజ్ సుంకాన్ని విధించదు. మన దేశంలో సగటు పెట్రోల్ ధర లీటరుకు రూ.101 నుంచి 107 మధ్యలో ఉంది. చైనా, అమెరికా, ఇరాన్, లిబియా వంటి దేశాల్లో మన దేశం కంటే చాలా తక్కువ ధర ఉంది. అమెరికా వంటి దేశాలు తమ ముడి చమురు అవసరాలలో 60% కంటే ఎక్కువ ఉత్పత్తి చేసుకుంటుండగా, భారతదేశం తన ముడి చమురు అవసరాలలో 90% దిగుమతి చేసుకుంటుంది.

భారతదేశంలో డైనమిక్ ఇంధన ధరల వ్యవస్థ అమలులో ఉంది. అంటే పెట్రోల్ ధరలు ప్రతిరోజూ మారుతూ ఉంటాయి.

## రూ.2వేలకు పైగా యూపీఐ పేమెంట్లపై జీఎస్టీ..?

యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా డైలీ కోట్లాది రూపాయల లావాదేవిలు జరుగుతున్నాయి.. ప్రపంచంలోనే అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేసే దేశంగా భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.. అయితే.. ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌కు ఆర్బీఐ ఎటువంటి ఛార్జీలు విధించడం లేదు. గతంలో యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు వేస్తారని ప్రచారం జరిగినా.. అటువంటిది ఏమి లేదని కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా డైలీ కోట్లాది రూపాయల లావాదేవిలు జరుగుతున్నాయి.. ప్రపంచంలోనే అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేసే దేశంగా భారత్ అగ్రస్థానంలో




కొనసాగుతోంది.. అయితే.. ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌కు ఆర్బీఐ ఎటువంటి ఛార్జీలు విధించడం లేదు. గతంలో యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు వేస్తారని ప్రచారం జరిగినా.. అటువంటిది ఏమి లేదని కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.. ఈ తరుణంలోనే.. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా యూపీఐ పేమెంట్స్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీఐ ద్వారా పూర్తిగా ఉచిత డిజిటల్ లావాదేవీల శకం శాశ్వతంగా ఉండకపోవచ్చంటూ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయాలను కొనసాగించాలంటే ఎవరోఒకరు ఖర్చును భరించాల్సి ఉంటుందని.. దీంతో ఉచిత యూపీఐ లావాదేవీలు శాశ్వతంగా ఉండవని ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యానించారు. ఇటీవల, RBI గవర్నర్ సంజయ్ మల్హోత్రా UPI లావాదేవీలపై ఛార్జీలు విధించడం గురించి మాట్లాడంతో.. రాబోయే కాలంలో, ప్రభుత్వం అలాంటి లావాదేవీలపై ఛార్జీలు విధించవచ్చని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సోషల్ మీడియాతోపాటు.. కొన్ని మీడియా నివేదికలు కూడా ప్రభుత్వం రూ.2000 కంటే ఎక్కువ UPI లావాదేవీలపై GST విధించాలని యోచిస్తోందని ప్రసారం చేశాయి. దీనిపై కేంద్రం స్పందించి క్లారిటీ ఇచ్చింది.. దీంతోపాటు.. ఇటీవల, కేంద్ర ప్రభుత్వం రూ.2000 కంటే ఎక్కువ లావాదేవీలపై GST విధించాలని యోచిస్తోందా..? అని రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. రూ. 2000 కంటే ఎక్కువ UPI లావాదేవీలపై జీఎస్టీ విధించాలని జీఎస్టీ కౌన్సిల్ ఎటువంటి సిఫార్సు చేయలేదని పంకజ్ చౌదరి అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ సిఫార్సు ఆధారంగా జీఎస్టీ రేట్లు, మినహాయింపులు నిర్ణయించబడతాయని కూడా ఆయన అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ ఒక రాజ్యాంగ సంస్థ.. ఇందులో కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యూటీలు) సభ్యులు ఉంటారు.

## తగ్గుతున్న బంగారం ధరలు..

బంగారం ధర భారీగా పెరిగిన నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారు చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా బంగారం నాణ్యత విషయంలోనూ ఏమాత్రం రాజీ పడవద్దు. బంగారం ధరలు తగ్గుతున్నప్పటికీ ఇంకా అల్ టైమ్ రికార్డులోనే ఉంది. ఎందుకంటే తులం బంగారాన్ని కొనుగోలు చేయాలంటే లక్ష రూపాయల వరకు ఉంది. ప్రస్తుతం స్వల్పంగా తగ్గినప్పటికీ ధర భారీగానే ఉంది. తాజాగా జూలై 28వ తేదీన దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 91,590 రూపాయల వద్ద ఉంది. ఇక వెండి విషయానికొస్తే ఇది కూడా స్వల్పంగా తగ్గింది. కిలో వెండి ధర లక్షా 15,900 రూపాయల వద్ద ఉంది. కొన్ని ప్రాంతాల్లో లక్షా 25,900 వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,007 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,740 రూపాయల వద్ద ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 99,920 రూపాయలు, 22 క్యారెట్ల ధర 91,590 రూపాయల వద్ద ఉంది. ఇక బంగారం ధర భారీగా పెరిగిన నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారు చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా బంగారం నాణ్యత విషయంలోనూ ఏమాత్రం రాజీ పడవద్దు. ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఏమాత్రం తేడా వచ్చినా పెద్ద మొత్తంలో డబ్బులు నష్టపోయే ప్రమాదం ఉంటుంది. మన వైపు బంగారం ధర భారీగా పెరగడానికి అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్లలో నెలకొన్నటువంటి నెగెటివిటీ కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.

## 12 వేల మంది ఉద్యోగాలు ఊస్టింగ్..!



టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 2024లో 12,000 ఉద్యోగాలను తగ్గించనుందని ప్రకటించింది. AI, ఆర్థిక మాంద్యం ప్రభావం వలన ఐటీ రంగంలో అనిశ్చితి పెరిగింది. క్లయింట్ల వద్ద ప్రాజెక్టులు విలంబం అవడం, ఖర్చులు తగ్గించుకోవడం వంటి కారణాలతో ఉద్యోగాలు తగ్గిస్తున్నట్లు టీసీఎస్ తెలిపింది. సాఫ్ట్‌వేర్ రంగం అనిశ్చితిగా మారుపేరుగా మారిపోతుంది. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడు ఎన్ని కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయో అంత కంటే ఎక్కువ ఉద్యోగాలు కూడా పోతున్నాయి.తాజాగా ఏఐ కారణంగా ఒక్క కంపెనీ నుంచే ఏకంగా 12 వేల ఉద్యోగులు ఇంటికి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. భారతదేశపు అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 2026 ఆర్థిక సంవత్సరంలో తన ఉద్యోగులను 2 శాతం తగ్గించుకోనుంది. ఇది ప్రధానంగా మధ్య, సీనియర్ మేనేజ్‌మెంట్‌పై ప్రభావం చూపుతుందని కంపెనీ ఆదివారం తెలిపింది. కొత్త మార్కెట్లలోకి ప్రవేశించడం, కొత్త టెక్నాలజీలో పెట్టుబడి పెట్టడం, AIని అమలు చేయడం వంటి కారణాల వల్ల కంపెనీ సిబ్బందికి తిరిగి శిక్షణ ఇవ్వడం, తిరిగి నియామకం చేయడం వంటివి చేస్తోంది. అయితే ఈ ప్రక్రియలో భాగంగా దాదాపు 12,200 ఉద్యోగాలను తొలగించనున్నట్లు తెలిపింది. “మా క్లయింట్లకు అందించే సేవలపై ఎటువంటి ప్రభావం ఉండకుండా చూసుకోవడానికి ఈ ప్రక్రియను తగిన జాగ్రత్తతో ప్లాన్ చేస్తున్నాం” అని కంపెనీ వెల్లడించింది. బలహీనమైన డిమాండ్, నిరంతర ద్రవ్యోల్బణం, US వాణిజ్య విధానాలపై కొనసాగుతున్న అనిశ్చితి కారణంగా భారతదేశపు 283 బిలియన్ డాలర్ల ఐటీ రంగం క్లయింట్లు అనవసరమైన సాంకేతిక వ్యయాన్ని వెనక్కి తీసుకోకుండా ఉండటాన్ని ఎదుర్కోవలసి వచ్చింది.

# జాతీయం - అంతర్జాతీయం



## జులై 9 సమ్మెతో ఆశా వర్కర్లకు ప్రోత్సాహకాలు పెంపు

న్యూఢిల్లీ : ఆశా వర్కర్లకు ప్రోత్సాహకాలు పెంచడం జులై 9న జరిగిన సార్వత్రిక సమ్మె విజయమని ఆశా వర్కర్ల యూనియన్ ఏడబ్ల్యూఎఫ్ఎఫ్ఐ పేర్కొంది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పిపి ప్రేమ, మధుమితా బందోపాధ్యాయ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆశా వర్కర్ల నిరంతర పోరాటాలు, జులై 9 సార్వత్రిక సమ్మెతో కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల ప్రోత్సాహకాల పెంపును ప్రకటించాల్సి వచ్చిందని తెలిపారు. పార్లమెంట్‌లో సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ సమాధానం ఇస్తూ ఆశా వర్కర్లకు రూ.3,500 ప్రోత్సాహకాన్ని పెంచినట్టు తెలిపారని పేర్కొన్నారు. జులై 9న కేంద్ర కార్మిక సంఘాలు, సమాఖ్యలు నిర్వహించిన అఖిల భారత సార్వత్రిక సమ్మెలో దాదాపు 80శాతం మంది ఆశాలు పాల్గొన్నారని తెలిపారు. ఇది దేశంలోని ఆశా కార్మికులు, సహాయకుల స్థిరమైన పోరాటాలకు స్పష్టమైన విజయమని వివరించారు. ఆశా వర్కర్లు, ఫెసిలిటేటర్ల ఐక్య పోరాటాలకు అభినందనలు తెలిపారు. ఆగస్టు 18న కేరళలోని తిరువనంతపురంలో జరిగే జాతీయ ర్యాలీలో ఏడబ్ల్యూఎఫ్ఎఫ్ఐ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తుందని పేర్కొన్నారు.


## స్పోర్ట్స్, స్పేస్ స్టార్టప్‌లు పెట్టేందుకు రండి



న్యూఢిల్లీ : దేశంలో స్పోర్ట్స్, స్పేస్ స్టార్టప్‌లు పెట్టేందుకు యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, యువత ఆ దిశగా ఆలోచనలు చేయాలని కోరారు. ఆదివారం 124వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడారు. క్రీడా రంగంలోని స్టార్టప్‌లకు పూర్తి మద్దతు ఇస్తానని తెలిపారు. ఇటీవలి కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని, అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. శుభాన్షు శుక్లా ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్)కు వెళ్లి వచ్చాక దేశమంతా ఆనందంతో పొంగిపోయిందన్నారు. అలాగే,

చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తరువాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు, చిన్నారులు సైతం అంతరిక్ష రంగం మీద ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. దేశంలో విద్యార్థులు స్పేస్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారని, ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో ముందుకు వస్తున్నారని తెలిపారు. దేశంలో ఐదేండ్ల క్రితం 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని, ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. 'ఇన్‌స్పైర్ మనక్ అభియాన్' ఈ పథకం విద్యార్థులు ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమమని, ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని దీనికి ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఆగస్టు 23న నేషనల్ స్పేస్ డే సందర్భంగా దేశ ప్రజలు తమ సూచనలు, సలహాలు పంపాలని పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు.

## ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంట్‌లో చర్చ



ఆపరేషన్ సిందూర్ పై నేడు లోక్‌సభలో చర్చ జరగనున్న విషయం తెలిసిందే. మధ్యాహ్నం 12 గంటలకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంట్‌కు చేరుకున్నారు. మరికాసేపట్లో లోక్‌సభ లో 'సిందూర్'పై చర్చ ప్రారంభించనున్నారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు 16 గంటల చొప్పున ఉభయ సభలకు సమయం కేటాయించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభ, మంగళవారం రాజ్యసభలో ప్రత్యేక చర్చ ప్రారంభం కానున్నది. సుదీర్ఘ చర్చ అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమాధానమివ్వనున్నారు. మరోవైపు ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు సిద్ధమయ్యాయి. భారత్, పాకిస్థాన్ మధ్య అణుయుద్ధం జరగకుండా కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి అ అవకాశాన్ని వినియోగించుకోనున్నాయి. దీంతో లోక్‌సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధాన్ని సృష్టించే అవకాశం ఉంది.

సభలో వ్యవహరించాల్సిన వ్యూహంపై ఇండియా కూటమి ఎంపీలు ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు ప్రధాని మోదీ కూడా హాజరుకానున్నట్లు తెలిసింది. ఇప్పటికే ప్రధాని పార్లమెంట్‌కు చేరుకున్నారు. ఇక ఈ చర్చలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, విదేశాంగ మంత్రి జైశంకర్, పలువురు ఎంపీలు పాల్గొననున్నట్లు సమాచారం.

## సెల్ఫీమోజులో జలపాతంలో కొట్టుకుపోయిన కుటుంబం!

సెల్ఫీ మోజులో ఓ కుటుంబం జలపాతంలో కొట్టుకుపోయింది. ఝార?ండ్‌లోని ధన్‌బాద్ సమీపంలోని ప్రసిద్ధ భటిండా జలపాతం వద్ద నిన్న జరిగిందీ ఘటన. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాకు చెందిన ఒక కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు జలపాతాన్ని సందర్శించారు. అక్కడ సెల్ఫీలు తీసుకునే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. అప్రమత్తమైన స్థానికులు, మత్స్యకారులు వెంటనే స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. సాక్షుల కథనం ప్రకారం భటిండా జలపాతం వద్ద వేగంగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహం సమీపంలో సెల్ఫీలు తీసుకునేందుకు బాధిత కుటుంబం ప్రయత్నించింది. ఈ క్రమంలో కుటుంబంలోని ఒక మహిళ అకస్మాత్తుగా కాలు జారి నీటిలో పడిపోయింది. వెంటనే అప్రమత్తమైన ఆమె భర్త, కొడుకు, కూతురు ఆమెను రక్షించేందుకు వెంటనే నీటిలోకి దూకారు. అయితే, జలపాతం వద్ద ఉన్న బలమైన ప్రవాహం కారణంగా నలుగురూ మునిగిపోయారు. సమీపంలో చేపలు పట్టుకుంటున్న స్థానికులు గమనించి ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా నీళ్లలో దూకి వారిని రక్షించి ఒడ్డుకు తీసుకొచ్చారు. భటిండా జలపాతంలో సెల్ఫీలు తీసుకుంటూ ప్రమాదాలకు గురైన ఘటనలు గతంలోనూ జరిగాయి. 2024 ఆగస్టులో సెల్ఫీలు తీసుకుంటూ ముగ్గురు వ్యక్తులు కొట్టుకుపోగా స్థానికులు వారిని రక్షించారు. కాగా, తాజాగా ప్రమాదం నుంచి బయటపడిన కుటుంబ సభ్యులను చికిత్స కోసం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

## మాస్కో-ప్యోంగ్యాంగ్ మధ్య వాణిజ్య ఎయిర్ సర్వీస్ ప్రారంభం

మాస్కో ప్యోంగ్యాంగ్ మధ్య ప్రత్యక్ష వాణిజ్య సర్వీసును ప్రారంభించినట్లు రష్యా ప్రకటించింది. రష్యా ఎయిర్‌లైన్స్ నార్డ్‌విండ్ నడుపుతున్న మొదటి విమానం 400 మందికి పైగా ప్రయాణికులతో మాస్కోలోని షెరెమెటియేవో విమానాశ్రయం నుండి బయలుదేరినట్లు తెలిపింది. డిమాండ్ దృష్ట్యా నెలకు ఒక విమానం ఉత్తర కొరియాకు ప్రయాణిస్తుందని రష్యా రవాణా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నెల ప్రారంభంలో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఉత్తరకొరియాలోని కొత్త వొన్సాన్-కల్మా బీచ్ రిసార్ట్‌లో ఆ దేశ అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్‌తో సమావేశమైన సంగతి తెలిసిందే. ఆసమయంలో రష్యన్ పర్యాటకులను ఈ రిసార్ట్‌ను సందర్శించేలా ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. ఈ రిసార్ట్ సుమారు 20,000 మందికి వసతి కల్పించగలదు. తమ దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా పర్యాటకాన్ని మరింతగా ప్రోత్సహించాలని కిమ్ భావిస్తున్నారు. కొవిడ్ మహమ్మారి సమయంలో విధించిన ఆంక్షలను ఉత్తర కొరియా నెమ్మదిగా సడలిస్తోంది. దశలవారీగా తన దేశ సరిహద్దులను తిరిగి తెరుస్తోంది. అయితే అంతర్జాతీయ పర్యాటకాన్ని పూర్తిగా పునరుద్ధరించనుందా లేదా అనేది స్పష్టం చేయాల్సి వుంది. రష్యా ఓడరేవు నగరం వ్లాడివోస్టాక్ మరియు ప్యోంగ్యాంగ్‌ల మధ్య సాధారణ విమానాలు 2023లో తిరిగి పునరుద్ధరించబడ్డాయి.

## పాకిస్థాన్‌లో రోడ్డు ప్రమాదంలో 10 మంది మృతి

పాకిస్థాన్‌లో ఆదివారం జరిగిన బస్సు రోడ్డు ప్రమాదంలో కనీసం పది మంది మృతి చెందగా, 30 మందికిపైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. 40 మంది ప్రయాణీకులతో ఇస్లామాబాద్ నుంచి లాహోర్‌కు వెళుతున్న బస్సు పంజాబ్ ప్రాంతానికి చెందిన చక్‌వాల్ జిల్లాలోని బాల్‌కస్సర్ వద్ద లోయలో పడిపోయింది. టైరు పేలిపోవడంతో బస్సు డ్రయివర్ అదుపు తప్పాడని, దాంతో బస్సు బోల్తా కొట్టిందని అత్యవసర సేవల విభాగం ప్రతినిధి తెలిపారు. చక్‌వాల్ జిల్లా హెల్త్ అథారిటీ(డిహెచ్ఎ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సయీద్ అఖ్తర్ తన ప్రకటనలో 'తొమ్మిది మంది చనిపోయారు, 30 మంది గాయపడ్డారు' అని పేర్కొన్నారు. చనిపోయినవారిలో ఎనిమిది మంది అక్కడికక్కడే చనిపోగా, ఒక్కరు మాత్రం చక్‌వాల్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పాకిస్థాన్‌లో నిర్లక్షంగా వాహనాలు నడపడం, రోడ్డు కండిషన్ పేలవంగా ఉండడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయన్నది గమనార్హం.

## చుట్టుముట్టి కత్తితో చేయి నరికేసి.. ఆస్ట్రేలియాలో భారతీయుడిపై

ఆస్ట్రేలియాలో 33 సంవత్సరాల భారతీయ సంతతి వ్యక్తి సౌరభ్ ఆనంద్‌పై దుండగులు దాడి జరిపారు. ఈ ఘటనలో ఆయన చేయి పూర్తిగా తెగిపోయింది. చికిత్స జరిపిన వైద్యులు దీనిని అతికించారు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితి లేదు. అయితే ఇంతకు ముందు కూడా ఆస్ట్రేలియాలో భారతీయ సంతతి విద్యార్థిపై జాత్యాహంకార దాడి జరగడంతో స్థానిక భారతీయ సంతతి ఆందోళన చెందుతోంది. గతవారం సౌరభ్‌పై దాడి వివరాలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. ఓ మెడికల్ షాప్ నుంచి ఇంటికి వెళ్లుతున్న ఆనంద్‌ను దుండగులు అటకాయించారు. తమ చేతుల్లో ఉన్న పొడవాటి కత్తితో దాడికి దిగారు. ఈ క్రమంలో ఆయన చేయి తెగిందని వెల్లడైంది. ఈ నెల 19వ తేదీన స్థానిక అల్టోనా మెడోస్ ప్రాంతంలో ఓ ఫార్మసీ దుకాణంలో అవసరం అయిన మందులు తీసుకుని వెళ్లుతుండగా స్నేహితుడి నుంచి ఫోన్ వచ్చింది. పక్కనే నిలబడి మాట్లాడుతూ ఉండగా ఈ యువకుల ఆకతాయి ముఠా ఆయనను చుట్టుముట్టి దాడికి దిగింది. ముందు ప్యాకెట్లలో డబ్బు కోసం వెతికారు. తీవ్రంగా కొట్టడంతో కింద పడ్డ ఆయన గొంతు నరికేందుకు కత్తి దూశారు. తప్పించుకునేందుకు చేయి అడ్డం పెట్టిన ఆయనకు తీవ్రగాయాలు అయ్యాయి. చేయి విరిగింది. అయినా ఆగకుండా దుండగులు ఆయనను పలు చోట్ల పొడిచి వెళ్లారు. తీవ్రంగా గాయపడ్డ ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్సతో ప్రాణాపాయం తప్పింది.

## గాజాకు సాయం అందాల్సిందే

ఆకలితో అల్లాడిపోతున్న గాజా ప్రజలకు తక్షణమే ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసరాలను అందించాలని అమెరికా ప్రతినిధి సభలోని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. గాజాకు అత్యవసర సామగ్రి అందకుండా ఇజ్రాయిల్ దిగ్బంధనం చేయడాన్ని కొందరు తీవ్రంగా నిరసించారు. గాజాలో నెలకొన్న మానవతా సంక్షోభంపై కాంగ్రెస్ సభ్యులు స్పందిస్తూ అమెరికా, ఇజ్రాయిల్ మద్దతుతో నడుస్తున్న జీహెచ్ఎఫ్ ఆహార పంపిణీ కేంద్రాలపై దుమ్మెత్తి పోశారు. కేంద్రాల వద్ద సాయం కోసం ఎదురు చూస్తూ వెయ్యికి పైగా పాలస్తీనియన్లు మృత్యువాత పడడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ గాజాను నిర్మూలించాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నారని ప్రోగ్రెసివ్ సెనెటర్ బెర్నీ సాండర్స్ ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇది వాస్తవం. తీవ్రవాద ఇజ్రాయిల్ ప్రభుత్వం ఇప్పటికే రెండు లక్షల మంది పాలస్తీనియన్లను చంపడమో గాయపరచమో చేసింది. వీరిలో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారు. గాజాను తుడిచిపెట్టడానికి ఇజ్రాయిల్ ప్రభుత్వం ఆకలిని వాడుకుంటోంది' అని ధ్వజమెత్తారు. అమెరికా ప్రతినిధి సభ కాంగ్రెస్ అనేక దశాబ్దాలుగా ఇజ్రాయిల్ చర్యలను సమర్థిస్తోంది. ఏటా ఆ దేశానికి అనేక బిలియన్ డాలర్ల సైనిక సాయం అందించేందుకు ప్రభుత్వానికి అనుమతి ఇస్తోంది. అయితే తాజాగా ఇజ్రాయిల్ చర్యలపై కాంగ్రెస్‌లో వ్యతిరేకత కన్పిస్తోంది. అయితే ఇజ్రాయిల్ ప్రభుత్వంపై ఆంక్షలు విధించే స్థాయికి ఆ వ్యతిరేకత ఇంకా చేరుకోలేదు. గత వారమే ఇజ్రాయిల్ క్షిపణి రక్షణ కోసం ఐదు వందల మిలియన్ డాలర్లు అందించే ప్రతిపాదనను ప్రతినిధి సభ భారీ మెజారిటీతో ఆమోదించింది. కాగా గాజాలో పనిచేస్తున్న మానవతా సహాయ గ్రూపులను మార్చడంపై నెతన్యాహూ, ట్రంప్‌లపై డెమొక్రటిక్ సెనెటర్ క్రిస్ వాన్ హోలెన్ మండిపడ్డారు. ఇది మరింత విధ్వంసానికి, మరిన్ని మరణాలకు దారితీస్తుందని తెలిపారు. గాజాలో ప్రతి రోజు భయం పెరిగిపోతోందని చెప్పారు. ఇది ఎంత మాత్రం కొనసాగరాదని స్పష్టం చేశారు.




## పాక్‌లో మరో మూడు పోలియో వైరస్ కేసులు నమోదు

పాకిస్థాన్‌లో మరో మూడు పోలియో వైరస్ కేసులు నమోదయ్యాయని, ఈ ఏడాది దేశవ్యాప్తంగా ఈ సంఖ్య 17కి పెరిగిందని అధికారులు ఆదివారం తెలిపారు. తాజా కేసుల్లో కైబర్ ఫఖ్తుంఖ్వా(కెపి)లోని లక్కీ మార్వాట్, ఉత్తర వజీరిస్థాన్ జిల్లా నుండి రెండు, సింధ్‌లోని ఉమెర్కోట్ జిల్లా నుండి ఒకటి ఉన్నాయని పాకిస్థాన్ పోలియో నిర్మూలన కార్యక్రమం(పిపిఇపి) ఓ ప్రకటనలో తెలిపింది. ఈ తాజా గుర్తింపులతో 2025లో పాకిస్థాన్‌లో మొత్తం పోలియో కేసుల సంఖ్య 17కు పెరిగింది. వాటిలో పది కైబర్ ఫఖ్తుంఖ్వాలోనే నమోదయ్యాయి. పోలియో ఇప్పటికీ వ్యాప్తి చెందుతున్న ఆఫ్ఘనిస్థాన్‌తో పాటు పాకిస్థాన్ ప్రపంచంలోని చివరి రెండు దేశాలలో ఒకటిగా ఉంది. పోలియో వైరస్‌ను నిర్మూలించడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, భద్రతా సమస్యలు, టీకా మీద సందేహం, తప్పుడు సమాచారం వంటివి అక్కడ పురోగతిని అడ్డుకుంటున్నాయని తెలుస్తోంది.

## కాల్పుల విరమణ చర్చలకు థాయ్, కాంబోడియా అంగీకారం



కాల్పుల విరమణపై చర్చల కోసం వెంటనే సమావేశం కావడానికి థాయిలాండ్, కంబోడియా అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సరిహద్దు వివాదంపై థాయ్, కాంబోడియా మధ్య మూడు రోజులుగా జరుగుతున్న ఘర్షణల్లో 30 మంది ప్రాణాలు కోల్పోగా 1,30,000 మంది నిరాశ్రయులయ్యారు. ప్రస్తుతం స్కాట్లాండ్ పర్యటనలో ఉన్న ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెడుతూ కాంబోడియా ప్రధాని హున్ మానెట్, థాయిలాండ్ తాత్కాలిక ప్రధాని పుంతం వెచాయచైతో విడివిడిగా మాట్లాడానని తెలిపారు. ఘర్షణలను కొనసాగిస్తే అమెరికాతో వాణిజ్య ఒప్పందాలకు విఘాతం ఏర్పడుతుందని ఇరువురు నేతలను హెచ్చరించానని చెప్పారు. వెంటనే కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకొని, శాంతిని నెలకొల్పాలని ఇరు పక్షాలు భావిస్తున్నా యని అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కోసం రెండు దేశాలు తహతహలాడుతున్నాయని చెప్పుకొచ్చారు. కాగా థాయిలాండ్, కాంబోడియా మధ్య జరిగే చర్చల వివరాలను శ్వేతసౌధం కానీ, సంబంధిత దేశాల రాయబారులు కానీ వెల్లడించలేదు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకు నేందుకు సుముఖంగా ఉన్నామని వెచాయచై తెలిపారు. అయితే కాంబోడియా కూడా నిజాయితీతతో వ్యవహరించాలని అభిప్రాయపడ్డారు.

దీర్ఘకాలిక శాంతి కోసం ద్వైపాక్షిక చర్చలు జరిపేందుకు థాయిలాండ్ సుముఖంగా ఉన్న విషయాన్ని కాంబోడియాకు తెలియజేయాలని ఆయన ట్రంప్‌ను కోరారు.

## కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు




దక్షిణాఫ్రికా ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తోందని కార్మిక సంఘాలు, పౌర సమాజ గ్రూపులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. చట్టానికి 65 సవరణలు ప్రతిపాదించారని అంటూ ఎలాంటి విచారణ జరపకుండానే కార్మికులను విధుల నుంచి తొలగించేందుకు, క్యాజువల్ కార్మికుల సంఖ్యను పెంచేందుకు, పెద్ద ఎత్తున ఉద్యోగులను ఇంటికి సాగనంపేందుకు, వ్యాపారాలను దెబ్బతీయడానికి ఔట్‌సోర్సింగ్ విధానాలను అమలు చేసేందుకు వాటిని ఉద్దేశించారని ధ్వజమెత్తాయి. ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు 40 సంఘాలు సమాయత్తమవుతున్నాయి. సవరణ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఈ నెల 22న నేషనల్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ అండ్ లేబర్ కౌన్సిల్ (ఎన్ఈడీఎల్ఏపీ) ఎదుట ప్రదర్శన నిర్వహించి శంఖారావాన్ని పూరించారు. కార్మిక సంఘాల ఐక్య వేదికలో వ్యవసాయ కార్మికులు, మహిళలు, మానవ హక్కుల కార్యకర్తలకు సంబంధించిన 40 సంఘాలు భాగస్వాములుగా ఉన్నాయి. ఎన్ఈడీఎల్ఏపీ ప్రతిపాదించిన సవరణలన్నీ కార్మికులను ఇబ్బంది పెట్టేవేనని,

ముఖ్యంగా మహిళలు, యువత, వలసదారులు, ప్రొబేషన్‌పై ఉన్న వారు తీవ్రంగా నష్టపోతారని ఐక్య వేదిక తెలిపింది. మూడు నెలల ప్రొబేషన్ కాలంలో ఉద్యోగులను యాజమాన్యాలు ముప్పుతిప్పలు పెట్టే అవకాశం ఉన్నదని వివరించింది.

# చక్కని ఆరోగ్యం

## ఈ పండు ఆడవాళ్లకు అమృతఫలం..!



డ్రాగన్ ఫ్రూట్ రుచికరమైనది మాత్రమే కాదు.. పోషకాల స్టోర్ హౌస్‌గా పిలుస్తారు. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా నిండివున్నాయి. మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్, ఖనిజాలు ఎక్కువగా సమృద్ధిగా ఉన్నాయి. విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఈ పండు ఇమ్యూనిటీ పవర్‌ని పెంచుతుంది. అంతేకాకుండా.. బి1, బి2, బి3 విటమిన్లు కూడా మెండుగా ఉన్నాయి. తరచూ డ్రాగన్ ఫ్రూట్ తింటూ ఉంటే అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆడవాళ్లకు ఈ పండు వరంలాంటిది అని అంటున్నారు.డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మహిళల్లో వచ్చే అనేక సమస్యలను తగ్గిస్తాయి. మహిళలకు ఐరన్ చాలా అవసరం. నెలసరి సమయంలో రక్తస్రావం కారణంగా మహిళల్లో ఐరన్ లోపం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో అధిక మొత్తంలో ఐరన్ ఉండటం వల్ల ఇది రక్తహీనతను నివారిస్తుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది.డ్రాగన్ ఫ్రూట్‌లో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు బలపడుతాయి. ముఖ్యంగా మహిళలు మెనోపాజ్ దశకు చేరుకున్నప్పుడు ఆస్టియోపోరోసిస్ వచ్చే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవడంలో మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది జీర్ణవ్యవస్థను సక్రమంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీనివల్ల మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. పేగు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తి బలంగా ఉంటే అంటువ్యాధులు వ్యాపించకుండా ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే చర్మ సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఇవి చర్మాన్ని యవ్వనంగా, ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచుతాయి. ఈ పండులో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. దీనివల్ల చర్మం స్థితిస్థాపకత పెరుగుతుంది.

ఈ పండులో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి మంచి ఎంపిక అంటున్నారు నిపుణులు. డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే ఫోలేట్.. గర్భిణీలకు అవసరమైన ముఖ్యమైన పోషకం. ఇది గర్భంలో ఉన్న శిశువు మెదడు,

వెన్నుపాము అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పండులో ఉండే ఐరన్ గర్భధారణ సమయంలో వచ్చే రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి మహిళలు డ్రాగన్ ఫ్రూట్ కచ్చితంగా తినండి. ఆరోగ్యంగా ఉండండి.



## భోజనం తర్వాత యాలకులు తింటున్నారా..?

యాలకులు వీటినే ఇలాంచీలు అని కూడా అంటారు. ఇవి వంటకాలకు మంచి సువాసన, రుచినిచ్చే మసాలా దినుసులు. అంతేకాదు..యాలకుల్లో అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఓ ఔషధ గుణాలు కూడా పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ కొద్ది మొతాదులో యాలకులు తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతున్నారు.. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయని చెబుతున్నారు. భోజనం తరువాత యాలకులు తీసుకోవటం వల్ల శరీరంలో ఊహించని మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. భోజనం తర్వాత యాలకులు తినటం వల్ల ఆరోగ్యానికి అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు తెలిపారు. యాలకులు తినటం వల్ల అజీర్తి, ఉబ్బరం, గ్యాస్ తగ్గుతాయి. యాలకులలో ఉండే ముఖ్యమైన నూనెలు అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. సహజంగా నోటిని శుభ్రపరుస్తాయి. యాలకులు నమలడం వల్ల నోట్లో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించి, దుర్వాసనను తగ్గిస్తుంది. శరీరం నుంచి టాక్సిన్స్ బయటకు పంపి, మూత్ర పిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. యాలకులు రక్తపోటును నియంత్రించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. యాలకులు నోటిలో బ్యాక్టీరియా పెరగకుండా నిరోధించి దుర్వాసనను తొలగిస్తాయి. టాక్సిన్లను బయటకు పంపి మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించి నిద్రకు సహాయపడతాయని నిపుణులు సూచించారు. మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతమైన నిద్రకు దారితీస్తాయి. యాలకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుంచి రక్షిస్తాయి. యాలకులు మెదడుకు రక్త ప్రసరణను పెంచి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. క్యాన్సర్?ను నివారించడంలో కూడా యాలకులు సమర్థవంతంగా పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు. యాలకులలో ఉన్న యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు నమలడం వల్ల జీర్ణక్రియ బలపడుతుంది.

అలాగే వికారం, వాంతుల వంటి సమస్యల నివారణకు కూడా యాలకులను సహజ ఔషధంగా వాడతారు. యాలకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగానే కాకుండా, సౌందర్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఇందులో ఉన్న విటమిన్లు, ఫైటో న్యూట్రియంట్లు, ఎసెన్షియల్ ఆయిల్స్ అనేవి జుట్టుని, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయని వివరిస్తున్నారు.

## అలెర్జీకి దగ్గు మందు సురక్షితమేనా?

అలెర్జీ లక్షణాల నుండి ఉపశమనం పొందడానికి తరచుగా దగ్గు మందును వాడుతుంటారు. కానీ ఇటీవల, దాని భద్రత ఆందోళనలు కల్గిస్తుంది. ప్రజలు రెండుసార్లు ఆలోచిస్తున్నందున, వారు సురక్షితమైన ప్రత్యామ్నాయాలను కూడా వెతుకుతున్నారు. జూలై 15 నాటి న్యూయార్క్ టైమ్స్ నివేదికలో, అలెర్జీ లక్షణాలకు ఉపయోగించే యాంటిహిస్టామైన్ అయిన దగ్గు మందు, ప్రధానంగా మెదడు ఆరోగ్యాన్ని ప్రభావితం చూపుతుందని, సురక్షితమైన ఎంపిక కాకపోవచ్చునని నిపుణులు వెల్లడించారు. ప్రతికూల దుష్ప్రభావాలు, దీర్ఘకాలిక న్యూరోడిజెనరేటివ్ వ్యాధి కరకం అని ఆందోళనలు ఉన్నాయి. దగ్గు మందు అనేది యాంటిహిస్టామైన్ల పాత తరగతికి చెందినదని నివేదిక పేర్కొంది.

ఇది మెదడులోకి ప్రవేశించి, రక్త-మెదడు అవరోధాన్ని దాటి మానసికంగా దెబ్బతీస్తుంది. ఇది ఉదాసీనతకు దారితీస్తుంది. పడిపోవడం, సంభావ్య చిత్తవైకల్యం



వంటి ప్రమాదాన్ని పెంచుతుంది. అలెర్జీ సమయంలో శరీరంలో క్రిములతో పోరాడటానికి హిస్టామిన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తాయని నివేదిక వివరించింది. కొన్నిసార్లు, వేరుశెనగ, దుమ్ము లేదా పుప్పొడి వంటి హానిచేయని వస్తువులు కూడా తుమ్ము లేదా దగ్గు రావడానికి ప్రేరేపిస్తాయి. ఈ అతిగా స్పందించడాన్ని నిరోధించడంలో, అలెర్జీ లక్షణాలను తగ్గించడంలో యాంటిహిస్టామైన్‌లు సహాయపడతాయి. డైఫెన్‌హైడ్రామైన్‌తో కూడిన దగ్గు మందులు కూడా మిమ్మల్ని మగతగా మారుస్తాయి. ఈ భావన దాదాపుగా 'నాక్ అవుట్' లాంటిదని, ఇది మొత్తం మెదడు పనితీరును తాత్కాలికంగా దెబ్బతీస్తుంది. ఇది మీ నిద్రపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఇది దీర్ఘకాలిక హ్యాంగోవర్ ప్రభావనికి కారణం అవుతుంది. యూరోపియన్ యూనియన్ దగ్గు మందు వేసుకొని 'డ్రైవ్ చేయవద్దు' అని ప్రజలను హెచ్చరించింది. ఈ మందు వేసుకొంటే బ్రెయిన్ పనితీరుతో వాహన ప్రమాదాలు గరిగె అవకాశాలు ఉన్నాయి. పైలట్లు కూడా రెండు మూడు రోజుల క్రితం దగ్గు మందును తీసుకున్నప్పటికీ విమానం నడపడానికి అనుమతించబడలేదు. అలెర్జీ కోసం దగ్గు మందు వేసుకొంటే దుష్ప్రభావాలు ఎంత శాశ్వతంగా, ప్రమాదకరంగా ఉంటాయో యూరోపియన్ యూనియన్ చేసిన ఈ చర్య చూపిస్తుంది. ఇంటర్నల్ మెడిసిన్‌లో ప్రచురితమైన 2015 అధ్యయనం ప్రకారం, ఎసిటైల్‌కోలిన్-బ్లాకింగ్ డ్రగ్‌ను దీర్ఘకాలికంగా ఉపయోగించడం వల్ల చిత్తవైకల్యం, అల్జీమర్స్ వచ్చే ప్రమాదం 54 నుంచి 63 శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తి, దృష్టి, అభ్యాసానికి అవసరమైన మెదడు రసాయనమైన ఎసిటైల్‌కోలిన్‌పై ప్రభావం చూపుతుంది. ఈ అధ్యయనం మెదడు ఆరోగ్యంపై దగ్గు మందు వినియోగంతో శాశ్వత ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది.

ఇది అప్పుడప్పుడు వాడటం పర్వాలేదు. కానీ అలెర్జీల కోసం ఏదైనా యాంటిహిస్టామైన్‌లను కొనుగోలు చేసేటప్పుడు వైద్యుడిని సంప్రదించడం మంచిది. మీరు కలిసిన డాక్టర్ సూచించిన యాంటిహిస్టామైన్ దగ్గు మందులు మెదడులోకి అంతగా చొచ్చుకుపోవని, వాటితో చాలా తక్కువ దుష్ప్రభావాలు ఉన్నందున సురక్షితమైన ఎంపికగా మారుస్తాయని నివేదికలు చెబుతున్నాయి.

## వ్యాధులకు విరుగుడు గుమ్మడి గుంజలు..!

శరీరంలో సెరోటోనిన్, మెలటోనిన్ స్థాయి పెరిగినప్పుడు మీకు మంచి నిద్ర వస్తుంది. గుమ్మడికాయ గింజలు తినడం వల్ల ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం లభిస్తుంది. ఇది నిద్రకు అవసరమైన హార్మోన్లను పెంచుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. గుమ్మడికాయ గింజలు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి.



వాటిని తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. వాటిలో ఉండే ఫైబర్, ప్రోటీన్, ఖనిజాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అనేక వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా జింక్, ఐరన్, ప్రోటీన్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఎ గుమ్మడికాయ గింజలలో ఉంటాయి. ఇటీవల న్యూఢిల్లీలోని నార్త్ ఈస్ట్ డిస్ట్రిక్ట్ జనరల్ ఫిజిషియన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పియూష్ మిశ్రా ప్రకారం.. ఇందులో అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు కనిపిస్తాయి. ఇవి మన కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తాయి. గుమ్మడికాయ గింజలను కాల్చిన లేదా వేయించకుండా తినవచ్చు. దీనిని స్నాక్‌గా ఉపయోగించవచ్చు. అలాగే రోజులో ఎప్పుడైనా తినవచ్చు. గుమ్మడికాయ గింజలను సలాడ్‌లో కలిపి తినడం వల్ల ఇది మరింత రుచికరంగా, ప్రయోజనకరంగా ఉంటుంది. గుమ్మడికాయ గింజలను స్మూతీలో వేసి తాగడం వల్ల దానిలోని ముఖ్యమైన పోషకాలు పెరుగుతాయి. ఓట్స్, గంజి మరియు పెరుగులో కలిపి కూడా తినవచ్చు. గుమ్మడికాయ గింజలను కూర లేదా సూప్‌లో కలిపి కూడా తినవచ్చు. గుమ్మడికాయ గింజలు తీసుకోవడం వల్ల శరీరంలోని క్యాన్సర్ కణాలను తొలగించవచ్చని అనేక ప్రయోగాలు చూపించాయి. ఇది మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను, పురుషులలో ప్రోస్టేట్ క్యాన్సర్‌ను నివారిస్తుంది. అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల, ఇది క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధిస్తుంది. మీ రోగనిరోధక వ్యవస్థను బలంగా చేసుకోండి ఇందులో అధిక మొత్తంలో జింక్ ఉండటం వల్ల ఇది మన రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీనిని తీసుకోవడం ద్వారా శరీరంలోని ఎంజైమ్‌లు మరింత చురుగ్గా మారతాయి. ఏదైనా ఇన్ఫెక్షన్‌తో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది మన జుట్టు, చర్మానికి ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని తీసుకుంటే గాయాలు త్వరగా మానడం ప్రారంభిస్తాయి. దీనితో పాటు ఉదయం గుమ్మడికాయ గింజల నీరు తాగడం వల్ల మీ జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

## వర్షాకాలంలో ఈ పండ్లు తిన్నారో కథ కంచికే..!



వర్షాకాలంలో జీర్ణక్రియ మందగిస్తుంది. వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అందుకే వర్షాకాలంలో ఏ పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి? ఏవి తినకూడదు? అనే దానిపై స్పష్టత ఉండాలి. లేదంటే చిక్కుల్లో పడాల్సి వస్తుంది. ముఖ్యంగా వర్షాకాలంలో చాలా మంది రుచిగా ఉండే ఆహారాన్ని తినడానికి ఇష్టపడతారు. వర్షాకాలంలో చాలా మంది రుచిగా ఉండే ఆహారాన్ని తినడానికి ఇష్టపడతారు. కానీ వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే వర్షాకాలంలో తేమతో కూడిన గాలిలో, జీర్ణక్రియ కొంచెం నెమ్మదిస్తుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదం కూడా పెరుగుతుంది. అందుకే ఈ సమయంలో ఏం తినాలి? ఏం తినకూడదు? అనే దానిపై క్లారిటీ ఉండాలి.

ముఖ్యంగా పండ్ల విషయానికి వస్తే వర్షాకాలంలో కొన్నింటిని అస్సలు తినకూడదు. చాలా మందికి సీజన్ ఏదైనా అరటిపండ్లు, యాపిల్స్ తింటుంటారు. నిజానికి, రెండూ పోషకమైనవవే. అరటిపండ్లు తక్షణ శక్తిని అందిస్తాయి. కానీ ఆయుర్వేదం ప్రకారం వర్షాకాలంలో అరటిపండ్లు తినడం వల్ల కఫం వస్తుంది. దీనివల్ల జలుబు, దగ్గు, కడుపు సమస్యలు వస్తాయి. గ్యాస్, మలబద్ధకం, జీర్ణ సమస్యలు పెరుగుతాయి. అందుకే వర్షాకాలంలో అరటిపండ్లు తినకూడదు. వాటిని తినవలసి వస్తే, పగటిపూట మాత్రమే తినాలి. యాపిల్స్ తేలికగా జీర్ణమయ్యే ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాపిల్స్ శరీరాన్ని శుభ్రంగా, బలంగా ఉంచడంలో సహాయపడతాయి. యాపిల్స్ లోని ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిని తొక్కతో కలిపి తింటే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు ఆపిల్స్ ను అల్పాహారంగా, సాయంత్రం స్నాక్ గా తినడం మంచిది. లిచీ వర్షాకాలంలో తినడం ఆరోగ్యానికి మంచిది.

లిచీ శరీరానికి తాజాదనాన్ని ఇస్తుంది. ఇది త్వరగా జీర్ణమవుతుంది. ముఖ్యంగా ఇది యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. శరీరాన్ని వివిధ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. వర్షాకాలంలో దానిమ్మ మరో గొప్ప ఎంపిక. ఇది రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. శరీరాన్ని బలపరుస్తుంది. ఇది శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. జీవక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. అలాగే ప్లం పండ్లు కూడా వర్షాకాలంలో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వర్షాకాలంలో బొప్పాయి తినడం కూడా మంచిదే. బొప్పాయిలో ఉండే పపైన్ ఎంజైమ్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తేమతో కూడిన వాతావరణంలో జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది.

# సినిమా



## కింగ్‌డమ్‌పై రష్మిక ట్వీట్.. ముద్దు పేరుతో విజయ్ దేవరకొండ రిప్లై!

గతేడాది పుష్ప-2తో బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్న ముద్దుగుమ్మ రష్మిక మందన్నా. ఈ ఏడాది కూడా ఛావా మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టేసింది. వరుస సినిమాలతో రష్మిక దూసుకెళ్తోంది. ఇటీవలే కుబేరా మూవీతో మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. త్వరలోనే ఆమె నటించిన ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది. ఆ తర్వాత లేడీ ఓరియంటెడ్ మూవీలో కనిపించనుంది. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే శ్రీవల్లికి టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌పై చాలాసార్లు వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా విజయ్‌తో జంటగా నటించిన డియర్ కామ్రేడ్ మూవీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీంతో మరోసారి ఈ జంట డేటింగ్ గురించి చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలోనే రష్మిక.. విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ చిత్రాన్ని ఉద్దేశించి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కింగ్‌డమ్ ట్రైలర్‌ను విజయ్ దేవరకొండ పోస్ట్ చేయగా.. ఆ ట్వీట్‌కు రిప్లై ఇచ్చింది. ఈ నెల 31వ తేదీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా.. ఆ రోజు విజయ్ దేవరకొండ ఫైర్ చూడాలని ఉందంటూ పోస్ట్ చేసింది. గౌతమ్ తిన్ననూరి, అనిరుధ్, విజయ్ దేవరకొండతో పాటు ముగ్గురు జీనియస్‌లు కలిసి సృష్టించిన చిత్రం కోసం ఎంతో ఆసక్తిగదా ఎదురు చూస్తున్నా అంటూ పోస్ట్ చేసింది. ఇది చూసిన విజయ్ దేవరకొండ సైతం రష్మికకు రిప్లై ఇచ్చాడు. రస్సీలు అంటూ లవ్ సింబల్‌తో పాటు ఎంజాయ్ ది కింగ్‌డమ్ అని ట్వీట్ చేశాడు. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## సోషల్ మీడియాలో పనిలేనోళ్ళు ఎక్కువయ్యారు



సోషల్ మీడియాలో తరచుగా సెలబ్రిటీలపై ట్రోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ట్రోలింగ్‌లు, ప్రతికూల వ్యాఖ్యలపై నటీనటులు అప్పుడప్పుడు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తునే ఉన్నారు. తాజాగా ఈ విషయంలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో వచ్చే అనవసర విమర్శలపై రకుల్ తనదైన శైలిలో ఘాటుగా స్పందించింది. రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియా ఇప్పుడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. దురదృష్టవశాత్తూ, మన దేశంలో చాలా మందికి ఎలాంటి పనిలేదు. వారందరికీ ఉచిత డేటా ప్లాన్‌లు అందుబాటులో ఉన్నాయి. అందువల్ల, ఇతరుల జీవితాల గురించి కామెంట్స్ చేయడం తప్ప వారికి ఇంకేమీ పనిలేకుండా పోయింది" అని అన్నారు. కాగా రకుల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మరోవైపు రకుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో సెలబ్రిటీలు ఎదుర్కొంటున్న వేధింపులు, ట్రోలింగ్‌కు అద్దం పడుతున్నాయి. ఉచిత డేటా ప్లాన్‌ల లభ్యత, స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం వల్ల ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు సులభంగా చేరువయ్యారని, అయితే దీనిని దుర్వినియోగం చేసే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని ఆమె పరోక్షంగా అభిప్రాయపడ్డారు.



## ఏంటి సడెన్‌గా పెద్ది షూటింగ్‌కి బ్రేక్ ఇచ్చారు.. కారణాలు ఏంటంటే!

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో నిరాశ చెందిన అభిమానులు ఇప్పుడు ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'రంగస్థలం' తరహాలో మాస్, రా లుక్‌లో చెర్రీ కనిపించడంతో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌తో సినిమాపై క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రామ్‌చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్‌చరణ్‌కు జోడిగా నటిస్తోంది. ఇది రామ్ చరణ్‌తో చేస్తున్న తొలి తెలుగు సినిమా కావడంతో , ఈ కాంబోపై మంచి హైప్ ఏర్పడింది. తెరవెనుక బుచ్చిబాబు జెట్ స్పీడ్‌తో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించి 50 శాతం పైగా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులో వేసిన భారీ సెట్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో చరణ్, జాన్వీ ఇద్దరూ పాల్గొంటున్నారు. షూటింగ్ బ్రేక్ సమయంలో, బుచ్చిబాబు%-%జాన్వీ కలిసి హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'హరిహర వీరమల్లు' సినిమా వీక్షించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే అనూహ్యంగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. యాక్షన్ ఎపిసోడ్ పూర్తిగా ఔట్‌డోర్‌లో చేస్తుండడంతో వాతావరణం సహకరించకపోవడం వలన బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వర్షాలు తగ్గిన వెంటనే మళ్లీ షూటింగ్‌ను పునఃప్రారంభించనున్నట్లు సమాచారం. ఈ సినిమా ఉత్తరాంధ్ర విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఇందులో వచ్చే ట్రైన్ యాక్షన్ సీక్వెన్స్, భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడనంత విజువల్ ట్రీట్‌గా ఉంటుందని తెలుస్తోంది. 'రంగస్థలం' కంటే ఇది చాలా గొప్పగా ఉంటుందని రామ్‌చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. తర్వాత సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నాడు. ఈ కాంబోలో వచ్చిన 'రంగస్థలం' ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. ఇకపోతే, చరణ్ ప్రస్తుతం మరో రెండు మూడు ప్రాజెక్టుల కోసం కథలు వింటున్నట్లు సమాచారం. మొత్తానికి 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు అయితే ఉన్నాయి.

## 'కింగ్‌డమ్' సినిమాతో మీ మనసులో స్థానం సంపాదించుకుంటా



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న కింగ్ డమ్ సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా జులై 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో సినిమా ప్రమోషన్లలో స్పీడ్ పెంచారు మేకర్స్ .ఇందులో భాగంగా శనివారం (జులై 26) తిరుపతి వేదికగా కింగ్ డమ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను గ్రాండ్ గా నిర్వహించారు. హీరో విజయ్ దేవరకొండ హీరోయిన్ భాగ్యశ్రీతో పాటు చిత్ర బృందమంతా ఈ వేడుకలో సందడి చేసింది. ఈ సందర్భంగా ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ, "నేను చేసింది ఒక్క సినిమానే అయినా.. మీరు నా మీద చూపిస్తున్న ప్రేమకు కృత్జ్ఞతలు. దర్శకుడు గౌతమ్ గారు 'కింగ్‌డమ్' సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో కీలక పాత్రలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. విజయ్ దేవరకొండ గారికి తన వర్క్ పట్ల ఎంతో డెడికేషన్ ఉంటుంది. ఈ సినిమా కోసం విజయ్ పడిన కష్టాన్ని త్వరలో ప్రేక్షకులు స్క్రీన్ పై చూడబోతున్నారు. అనిరుధ్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. నాగవంశీ గారు ఒకే సమయంలో ఎన్నో సినిమాలు నిర్మిస్తున్నా.. ప్రతి సినిమాపై ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. జూలై 31న విడుదలవుతున్న 'కింగ్‌డమ్' మీ అందరికీ నచ్చుతుందని, మీ హృదయం లోపల నేను స్థానాన్ని సంపాదిస్తానని ఆశిస్తున్నాను." అన్నారు. కాగా ప్రమోషన్లలో భాగంగా కింగ్ డమ్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సోమవారం (జూలై 28న) సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ యూసఫ్ గూడలోని పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించనున్నారు. . సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ ఈ సినిమాను సమర్పిస్తోంది. ఈ సినిమాలో మరో కీలక పాత్రలో సత్యదేవ్ నటించాడు. అనిరుధ్ అందించిన స్వరాలు ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచాయి.



## 'మహావతార్ నరసింహ' థియేటర్స్ హౌస్‌ఫుల్?

మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రం ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైంది. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా 'మహావతార్' సినిమాటిక్ యూనివర్స్ (ఎమ్.సి.యు) పేరుతో తొలి చిత్రంగా జులై 25న విడులైంది. క్లీమ్ ప్రొడక్షన్స్, ప్రఖ్యాత హొంబలే ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాలను పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన తొలి చిత్రం 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద మెప్పిస్తుంది. చాలాచోట్ల థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. అయతే, హరిహర వీరమల్లు వల్ల పెద్దగా ఈ చిత్రానికి థియేటర్స్ దొరకలేదు. కానీ, మొదటిరోజునే మంచి టాక్ రావడంతో మెల్లిగా బాక్సాఫీస్ వద్ద జోరందుకుంటుంది. యానిమేటెడ్ రూపంలో తెరకెక్కిన భారతీయ చిత్రాలకు ఇంత పెద్ద మొత్తంలో కలెక్షన్స్ రావడం ఇదే మొదటిసారని సినిమా క్రిటిక్స్ చెబుతున్నారు. 'మహావతార్ నరసింహ' విడుదలైన మొదటిరోజు రూ. 1.75 కోట్ల నెట్ రాబట్టింది. రెండోరోజు రూ. 5.20 కోట్లు రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. రెండురోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 7 కోట్ల నెట్ కలెక్షన్స్‌తో రికార్డ్ క్రియేట్ చేసింది. ఇదే కలెక్షన్స్ గ్రాస్ పరంగా చూస్తే రూ. 10 కోట్ల వరకు రాబట్టినట్లు తెలుస్తోంది. అయితే, నేడు ఆదివారం కావడంతో బుక్‌మైషోలో ఏకంగా 3 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడుపోయాయి. సినిమాకు మంచి టాక్ రావడంతో రోజురోజుకు టికెట్లు తెగడం పెరుగుతుందని చెప్పవచ్చు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో దాన్ని సక్రమంగా ఉపయోగించుకుంటే ఫలితం ఎలా ఉంటుంది అన్న దానికి తాజా నిదర్శనం 'మహావతార్ నరసింహ'. నరసింహ స్వామి, భక్త ప్రహ్లాదుడు ఇతివృత్తాలతో ఇంతకుముందు చాలా చిత్రాలు వచ్చాయి. ప్రేక్షకులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి కూడా. అదే ఇతిహాసంతో యానిమేషన్ అనే సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే నమ్ముకొని ఈ చిత్రాన్ని రూపొందించారు.

# భూమ్మీద దేన్నైనా ఫోర్జరీ చేస్తారు కదా?

బీహార్ ఓటరు జాబితా సవరణలో.. ఆధార్ కార్డుకు పౌరసత్వ గుర్తింపుకార్డుల జాబితా నుంచి మినహాయింపు ఇవ్వడాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం మరోసారి తీవ్రంగా పరిగణించింది. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు ని చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ల కింద పరిగణించాల్సిందేనని కేంద్ర ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది. బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌లో భాగంగా ఆధార్‌ను గుర్తింపుకార్డుగా ఈసీ పరిగణించడం లేదు. తద్వారా ఓట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టులో కేసు నడుస్తోంది. సోమవారం విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత ధర్మాసనం ఈసీని ఉద్దేశించి కీలక వ్యాఖ్య చేసింది. "భూమ్మీద దేనినైనా ఫోర్జరీ చేస్తారు కదా?" అని కేంద్ర ఎన్నికల సంఘం అభ్యంతరాలపై సూటిగా ప్రశ్నను సంధించింది. ఈ క్రమంలో.. ఆధార్‌ను తిరస్కరిస్తూ.. బీహార్ ఓటర్ల రివిజన్ ప్రక్రియలో ఓట్లను తొలగిస్తూ వస్తోంది ఎన్నికల సంఘం. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. జులై 10వ తేదీ నాటి విచారణ సందర్భంగా బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్ సబబేనన్న సుప్రీం ధర్మాసనం.. అదే సమయంలో ఆధార్, ఎపిక్, రేషన్ కార్డులనూ పరిగణనలోకి తీసుకోవాల్సిందేనని ఈసీకి స్పష్టం చేసింది. అయితే.. ఇవాళ్టి వాదనల సందర్భంగా ఆధార్‌ను ప్రూఫ్ ఆఫ్ సిటిజన్‌షిప్‌గా పరిగణించడం కుదరదని, రేషన్ కార్డులు నకిలీవి సృష్టించే అవకాశం లేకపోలేదని.. కాబట్టి వాటి మీద ఆధారపడలేమని ఈసీ వాదనలు వినిపించింది. అలాగే ఓటర్ నమోదు ప్రక్రియలో ఆధార్‌ను కేవలం ఐడెంటిటీ ప్రూఫ్‌గా మాత్రమే పరిగణిస్తామని పేర్కొంది. దీనిపై సుప్రీం కోర్టు స్పందించింది.




ఈ భూమ్మీద ఏ డాక్యుమెంట్‌ను ఫోర్జరీ చేయలేరో చెప్పాలంటూ ఈసీని ప్రశ్నించింది. ఓటర్ నమోదు సమయంలో ఆధార్ ప్రస్తావన ఉంటున్నప్పటికీ.. ఓటరు జాబితా గుర్తింపు కోసం ఎందుకు పరిగణించడం లేదని మరోసారి నిలదీసింది. ఈ క్రమంలో.. ఆధార్, ఎపిక్‌ని బీహార్ ఓటర్ రోల్ రివిజన్‌కు చేర్చాలంటూ ఆదేశించింది. ఎన్నికల సంఘం జాబితాలోని ఏదీ నిర్ణయాత్మక పత్రం కాదు కదా. ఆధార్, ఎపిక్ విషయాల్లో మీరు ఎత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటే గనుక రేపు మీరు అంగీకరించిన ఇతర పత్రాలు కూడా ఫోర్జరీ జరిగితే.. దాన్ని నిరోధించే వ్యవస్థ ఎక్కడ? అని ఈసీకి ప్రశ్న ఎదురైంది. అదే సమయంలో.. ఆగస్టు 1వ తేదీన ఈసీ ప్రచురించబోయే బీహార్ ఓటర్ల డ్రాఫ్ట్ లిస్ట్‌పై మధ్యంతర స్టే విధించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది గోపాల్ శంకర్‌నారాయణన్ కోరారు. అయితే.. రేపటి విచారణలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని బెంచ్ స్పష్టం చేసింది.

# 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

**న్యూఢిల్లీ:** భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. 2025 మే 10వ తేదీని మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై



క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు.

### పాక్ ఓటమిని అంగీకరించింది

పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

### ఎలాంటి ఒత్తిడి లేదు


ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు.

### విమానాల కూల్చివేతపై..

ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# సొంత దేశాన్నే ఏర్పాటు చేయొచ్చు.. అయితే?

ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఉంటూ, రెండంతస్థుల భవనంలో వెస్ట్ ఆర్కిటికా, సబోర్గా, పౌల్వియా, లాడోనియా తదితర నకిలీ దేశాల రాయబార కార్యాలయాలను నిర్వహిస్తున్న హర్ష్ వర్ధన్ జైన్‌ను ఇటీవల ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఆయన సాగించిన అనేక బాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. 47 ఏళ్ల ఈ మోసగాడు దౌత్యపరమైన ప్లేట్లు కలిగిన లగ్జరీ కార్లలో తిరిగాడు. దశాబ్ద కాలంలో 162 విదేశాల్లో పర్యటించాడు. రూ. 300 కోట్ల ఆర్థిక కుంభకోణాన్ని నడిపాడని ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)దర్యాప్తులో వెల్లడైంది. అయితే ఇంతకీ కొత్త దేశాన్ని ఎలా సృష్టిస్తారు? ఇందుకు ఏ విధమైన రూపకల్పన చేస్తారు? దేశ జెండాలు, పాస్‌పోర్టులు, రాజ్యాంగాలు, జాతీయ గుర్తింపులను ఎలా సృష్టిస్తారు.. అనే వివరాల్లోకి వెళ్లే ముందు ఒక స్వతంత్ర దేశాన్ని ఎలా ఏర్పాటు చేయాలని విషయంలోకి వెళదాం. మొంటెవీడియో కన్వెన్షన్ ప్రకారం ఒక దేశానికి నాలుగు లక్షణాలు అవసరం. ఎవరూ హక్కుదారులుకాని భూభాగం, శాశ్వత జనాభా, అధికార ప్రభుత్వం, దౌత్యంలో పాల్గొనే సామర్థ్యం అనేవి తప్పనిసరి. అయితే ఐక్యరాజ్య సమితి గుర్తింపు లేకపోతే ఆ దేశానికి గుర్తింపు దక్కదు. అయినప్పటికీ ఇటువంటి దేశాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. 2019లో భారత్ విడిచి పారిపోయిన అత్యాచార నిందితుడు నిత్యానంద కొంతకాలానికి తెరపైకి వచ్చి, తాను ఒక కొత్త దేశాన్ని స్థాపించానని, దానికి యునైటెడ్ స్టేట్ ఆఫ్ కైలాస అని పేరు పెట్టానని తెలిపాడు. ఈ దేశం ఏర్పాటుకు తన అనుచరులు ఈక్వెడార్ సమీపంలో భూమిని కొనుగోలు చేశారని నిత్యానంద తెలిపారు. అయితే అది వాస్తవానికి ఎక్కడ ఉందో ఎవరికీ ఖచ్చితంగా తెలియదు.



నిత్యానంద వాదనను ఈక్వెడార్ తిరస్కరించింది. తమ గడ్డపై లేదా సమీపంలో అలాంటి దేశం ఏదీ లేదని స్పష్టం చేసింది. అయితే నిత్యానంద మాత్రం తన దేశం పేరుతో కైలాస వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, దౌత్య మిషన్లు, సొంత పాస్‌పోర్ట్‌లు, కరెన్సీని జారీ చేశారు. 2023 ఫిబ్రవరిలో నిత్యానంద సహాయకురాలు విజయప్రియ జనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నప్పుడు కైలాస దేశం అందరి దృష్టిని ఆకర్షించింది. కైలాస దేశం ప్రపంచంలోని పలు దేశాలలో తన రాయబార కార్యాలయాలను ప్రారంభించిందని ఐక్యరాజ్య సమితిలో విజయప్రియ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా, స్వయం ప్రకటిత సూక్ష్మదేశాలు చాలానే ఉన్నాయి. 1967లో పాడీ రాయ్ బేట్స్ బ్రిటిష్ సైనిక వేదిక అయిన సీలాండ్‌ను ఆక్రమించి, ఒక దేశంగా ప్రకటించాడు. దానికి ఒక జెండా, రాజ్యాంగం రూపొందించాడు. పాస్‌పోర్ట్‌లను కూడా జారీ చేశాడు. అయితే నేటికీ ఎవరూ సీలాండ్‌ను సార్వభౌమ దేశంగా గుర్తించ లేదు. ఇదేవిధంగా చెక్ రిపబ్లిక్ నేత వీటీ జెడ్లికా 2015లో లిబర్‌ల్యాండ్‌ను స్వేచ్ఛావాద కలల దేశంగా ప్రకటించాడు. అయితే నేటికీ దీనికి గుర్తింపు లేదు. ఏది ఏమైనప్పటికీ దేశ నిర్మాణం అంత తేలికైన పనేమీ కాదు.

# ఉత్తరప్రదేశ్ లాంగెస్ట్ సీఎంగా యోగీ ఆదిత్యనాథ్‌కు గుర్తింపు

ఉత్తరప్రదేశ్‌కు వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా యోగీ ఆదిత్యనాథ్ గుర్తింపు పొందారు. యూపీకి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఇప్పటివరకు మాజీ సీఎం గోవింద్ వల్లభ్ పంత్ ఉన్నారు. ఇప్పుడు ఆయన రికార్డును యోగీ ఆదిత్యనాథ్ బద్దలుకొట్టారు. గోవింద్ వల్లభ్ పంత్ వరుసగా 8 సంవత్సరాల 127 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగి, రాష్ట్రానికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. సోమవారంతో కలిపి యోగీ ఆదిత్యనాథ్ వరుసగా 8 సంవత్సరాల 4 నెలల 10 రోజులు యూపీ సీఎంగా కొనసాగారు. దాంతో గోవింద్ వల్లభ్ పంత్ రికార్డు బద్దలైంది. ఈ విషయాన్ని యూపీ సీఎంవో వెల్లడించింది.



## పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా హతం..!




పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా అలియాస్, మూసా ఫౌజీ భద్రతా బలగాల చేతిలో హతమయ్యాడు. ఆపరేషన్ మహదేవ్ పేరుతో చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతాబలగాలు సోమవారం మధ్యాహ్నం జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాయి. హతమైన ముగ్గురు ఉగ్రవాదుల్లో పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా అలియాస్ మూసా ఫౌజీ ఉన్నట్లు బలగాలు గుర్తించాయి. ఈ విషయాన్ని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. లష్కరే తోయిబా టాప్ కమాండర్ అయిన సులేమాన్ షా పహల్గామ్ ఉగ్రదాడికి కుట్రపన్నడమే కాకుండా ఆ దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడని భద్రతాబలగాలకు చెందిన విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత ఏడాది శ్రీనగర్-సోన్‌మార్గ్ హైవేలోని జడ్-మోర్హ్ టన్నెల్ నిర్మాణ పనుల్లో ఉన్న ఏడుగురిని హత్య చేసిన ఘటనలో కూడా సులేమాన్ ప్రమేయం ఉన్నట్లు తెలిసింది. జమ్ముకశ్మీర్ పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా తాజా ఆపరేషన్ చేపట్టాయి.

ఉగ్రవాదుల నుంచి భద్రతాబలగాలు 17 గ్రనేడ్‌లు, ఒక %వీ%4 కార్బైన్, రెండు %ూఖ%-47 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నాయి. శ్రీనగర్‌లోని దచిగామ్ ఏరియాలో మౌంట్ మహదేవ్ సమీపంలో ఎన్‌కౌంటర్ జరిగింది. దచిగామ్ ఏరియాలో ముగ్గురు ఉగ్రవాదులు ఉన్నారని సమాచారం అందడంతో భద్రతాబలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ముగ్గురిని హతమార్చాయి. జబర్వాన్, మహదేవ్ పర్వత శ్రేణుల మధ్య జరిగే ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌కు మహదేవ్ అని పేరుపెట్టారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్ 22న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో మారణహోమానికి పాల్పడ్డారు. పర్యాటకులే లక్ష్యంగా కాల్పులకు పాల్పడి 26 మంది ప్రాణాలు తీశారు. వారిలో 25 మంది భారత పౌరులు, ఒక నేపాలీ ఉన్నారు. ఆ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. ఆపరేషన్‌లో భాగంగా పాక్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ లోక్‌సభలో చర్చ మొదలైంది. లోక్‌సభలో చర్చ మొదలైన రోజే పహల్గామ్ ఉగ్రదాడి సూత్రదారి ఎన్‌కౌంటర్‌లో హతమవడం గమనార్హం.

## చెత్తతో విమానం చేసి.. గాలిలో చక్కర్లు కొట్టి..

**పట్నా:** నేటి తరం యువత ఆధునిక సాంకేతికతను ఆకళింపు చేసుకుని, నూతన ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో మన చుట్టుపక్కల దొరికే వస్తువులతోనే నూతన వస్తువులు రూపొందుతున్నాయి. ఇవి చూపరులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నాయి. బీహార్‌కు చెందిన ఒక యువకుడు చేసిన అద్భుతం ఇప్పుడు అందరినీ అమితంగా ఆకట్టుకుంటోంది. బీహార్ కుర్రాడు అవనీష్ కుమార్ తనకు ఎటువంటి డిగ్రీ లేకున్నా, అపారమైన సాంకేతిక నైపుణ్యాలను ఆకళింపు చేసుకున్నాడు. పెద్దపెద్ద శాస్త్రవేత్తలే ఆశ్చర్యపోయేలాంటి ఆవిష్కరణను మన ముందుకు తెచ్చాడు. కేవలం చెత్తతో(వ్యర్థాలతో) ఏకంగా విమానాన్ని తయారు చేశాడు. ఇందుకోసం అతనేమీ ఎటువంటి ల్యాబ్ పైనకూడా ఆధారపడలేదు. తగినంత డబ్బులు కూడా లేని అవనీష్ విమానాన్ని తయారుచేసి, దాన్ని విజయవంతంగా ప్రయోగించాడు. ఈ విమానం తయారీకి అవనీష్ కేవలం ఏడు వేల రూపాయలు ఖర్చుచేశాడు. దీనికి సంబంధించిన వీడియో అందరినీ అలరిస్తోంది. ఏదో చేయాలన్న తపన ఉండి పట్టుదలతో ప్రయత్నిస్తే అసాధ్యమన్నది ఏదీ ఉండదని అవనీష్ నిరూపించాడు. అవనీస్ రూపొందించిన విమానాన్ని, దానిలో ప్రయాణిస్తున్న అతనిని చూసేందుకు వందలాదిమంది తరలిరావడాన్ని మనం ఈ వైరల్ వీడియోలో చూడవచ్చు. వారంతా అవనీష్‌ను ఉత్సాహపరచడాన్ని గమనించవచ్చు.



## ఫలించిన ట్రంప్ దౌత్యం..

ఆసియా దేశాలు థాయ్-కంబోడియా తాజా సరిహద్దు ఘర్షణలకు ఎట్టకేలకు ముగింపు పడింది. ఇరు దేశాలు ఎలాంటి షరతులు లేకుండా తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ విషయాన్ని చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన మలేషియా ప్రధాని అన్వర్ అబ్రహీం సోమవారం ప్రకటించారు. ఈ ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం దశాబ్దాలుగా కొనసాగుతున్నదే. అయితే.. ఈ ఏడాది మే చివరి వారంలో కంబోడియన్ సైనికుడి కాల్చివేత ఘటన నుంచి 817 కిలోమీటర్ల సరిహద్దు వెంట ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరు దేశాల పరస్పర ఆరోపలతో దాడులను మొదలై.. తీవ్రతరం అవుతూ వచ్చాయి. ఈ క్రమంలో.. గత నాలుగైదు రోజుల ఘర్షణల్లో ఇరు దేశాలకు చెందిన 34 మంది మరణించగా, లక్షా 68వేల మంది నిర్వాసితులు అయ్యారు. దీంతో యుద్ధం ఆపేందుకు థాయ్-కంబోడియా నేతలతో తాను మాట్లాడానని, వారు చర్చలు జరిపేందుకు సంసిద్ధత వ్యక్తంచేశారని జులై 26వ తేదీన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అదే సమయంలో.. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం మధ్యవర్తిత్వం చేసేందుకు ముందుకొచ్చారు. ఆయన ఆహ్వానం మేరకు పుత్రజయ(మలేషియాలో)లోని ఇబ్రహీం నివాసంలో సోమవారం థాయ్ తాత్కాలిక ప్రధాని పుమ్తామ్ వేచాయచాయ్, కంబోడియా ప్రధాని హున్‌మానెట్ సమావేశయ్యారు. ఈ భేటీకి చైనా, అమెరికా రాయబారులు కూడా హాజరయ్యారు. భేటీ తర్వాత మలేషియా ప్రధాని అన్వర్ ఇరు దేశ ప్రధానుల చేతులను చేతిలో ఉంచి సంధి కుదిర్చినట్లు ప్రకటించారు. ట్రంప్ ప్రతిపాదన మేరకు ఇరు దేశాల ప్రధానులం కాల్పుల విరమణకు అంగీకరించాం అని కంబోడియా ప్రధాని హున్‌మానెట్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. అయితే సోమవారం చర్చల సమయంలోనూ ఇరు దేశాల సరిహద్దుల్లో ఘర్షణలు కొనసాగినట్లు సమాచారం.

### ఇరుదేశాల ఘర్షణలు దేనికంటే..

ప్రాచీన హిందూ దేవాలయాలు అయిన తా మోయాన్ థామ్, 11వ శతాబ్దపు ప్రేహ్ విహార్ ఆలయాలు ఇరు దేశాల సరిహద్దు వివాదాలకు కేంద్రంగా ఉన్నాయి. 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం ప్రేహ్ విహార్ ఆలయాన్ని కంబోడియాకే చెందుతుందని తీర్పు ఇచ్చింది. అయితే.. థాయ్‌లాండ్ ఆ తీర్పును ఖండిస్తూ ఇచ్చింది. 2008లో %ఖచీజుూజూ% వారసత్వ ప్రదేశంగా నమోదు చేయాలన్న ప్రయత్నం తర్వాత ఇరు దేశాల ఉద్రిక్తతలు పెరిగాయి. 2025 మే నెల చివర్లో నుంచి సరిహద్దు వివాదం ముదరసాగింది. ఈ క్రమంలో ప్రైవేట్‌గా సంధి కోసం ప్రయత్నించిన పేటోంగ్టార్న్ షినవత్రా.. కంబోడియా మాజీ ప్రధాని హున్ సేన్‌కి ఫోన్ కాల్ చేసి 'అంకుల్' అంటూ మాట్లాడింది. ఆ కాల్ రికార్డ్ బయటకు రావడంతో.. అనూహ్యంగా ఆమె పదవి నుంచి వైదొలగాల్సి(సస్పెండ్) వచ్చింది. ఈ తరుణంలో.. జూన్‌లో కంబోడియా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని వివాద పరిష్కారానికి కోరింది. థాయ్‌లాండ్ మాత్రం న్యాయస్థాన అధికారాన్ని అంగీకరించలేదు, ద్వైపాక్షిక చర్చలే సరైన మార్గమని పేర్కొంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.